జమీన్‌రైతు

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి

తెలుగు దేశానికి దేవగౌడ తూట్లు?

తెలుగు దేశం ఎమ్పీలలో చీలిక తేవడానికి లోలోపల పెద్ద ప్రయత్నం జరుగు తూందన్న సందేహాలు ఢిల్లీ నుంచి హైదరాబాదు వరకు వ్యాపిస్తున్నాయి. ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడుకి కూడా ఈ వార అందిందని చెప్తున్నారు.

తెలుగు దేశం ఎమ్పీలలో చంద్ర బాబు పట్ల చాలా అసంతృప్తి వుంది. ఎంత సేపటికీ పేచీకోరు పనులు తప్ప, ఢిల్లీ ప్రభుత్వంలో తమకు విలువ, ప్రాధాన్యత పెరిగే ధోరణిలో చంద్రబాబు వ్యవహరించడం లేదని వారు అసంతృప్తితో వున్నారు. రాష్ట్రంలో మంత్రులుగా వుండి, ముఖ్య మంత్రి బలవంతం మీద ఎన్నికల్లో నిల్చి ఎమ్పీలుగా గెల్చిన వారిలో ఈ గిలి మరింత జాస్తిగా వుంది. మంత్రులుగా వెలుగులో వుండిన తమను అనామకులను చేసిపారేశారన్నది వారి కినుక.

ఈ సణుగుడు మెల్ల మెల్లగా దేవగౌడ చెవికి సోకడంతో ఆయన వారిని దగ్గరకు తీసి దువ్వు తున్నారు. తెలుగు దేశం తరపున ఢిల్లీలో వున్న ముగ్గురు మంత్రులు సైతం చంద్ర బాబు కంటె దేవగౌడ పట్లనే మమకారం ప్రదర్శి స్తున్నారు.

ఆల్మట్టి విషయంలో ప్రధాన మంత్రి ఆంధ్రకు చేస్తున్న అన్యాయాన్ని నిరసించమని ముఖ్య మంత్రి ఆదేశించి నప్పుడే తెలుగు ఎమ్పీల మనసు అర్థమైంది. వారెవ్వరూ ప్రధానితో పేచీ పెట్టుకొనే పరిస్థితిలో లేరని తుఫాన్ నిధుల ఉద్యమం రుజువు చేసింది. దేవగౌడను ఏదో ఒక రకంగా ఆపకుంటె తన పార్టీకి తూట్లు పొడుస్తారన్న భయం చంద్ర బాబులో రేకెత్తి వుంటిప్పుడు. అందువల్ల ఢిల్లీలో ఎమ్పీల కదలికలపై నిఘా ప్రారంభించా రాయన. దేవగౌడతో అమీ తుమీ తేల్చుకో వలసిన పరిస్థితి ఏర్పడితే – ఒక మంత్రి, కనీసం నలుగురు ఎమ్పీలు చేయిజారి పోతారని ఆయనకు ఢిల్లీ నుంచి సమాచార మందిందట. తెలుగు దేశంలో అటువంటి చీలిక రాష్ట్రంలోనూ ప్రభావం చూపుతుంది. మంత్రి వర్గ విస్తరణ నిరవధికంగా వాయిదా పడడంపై అలుక వహించిన ఎమ్మెల్యేలూ ఇక్కడ న్యూసెన్సు సృష్టించ వచ్చు. అందువల్ల ఎమ్పీల విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని నిర్ణయించు కున్నారాయన.

అయితే మంత్రి వర్గ విస్తరణ జరిపించే ఆలోచన మాత్రం చేస్తున్నట్లు లేదు. గోదావరి జిల్లాల తుఫాన్ ఆయనకు కలిసి వచ్చింది. ఈ సాకుతో జనవరి వరకు నెట్టి, ఆ తర్వాత సంగతి అప్పుడు చూసుకో వచ్చునని భావిస్తున్నారు ముఖ్య మంత్రి.

* * *

తుఫాన్ నష్టం పేరుతో మద్యపాన నిషేధం రద్దు చేయడం శ్రేయస్కరమని పలువురు మంత్రులు చేస్తున్న సూచన చంద్ర బాబు బుర్రలో పురుగు వలె దొలుస్తున్నది. పైకి గంభీరంగా ఆ ప్రసక్తే లేదని ప్రకటిస్తు న్నప్పటికీ దీని సాధ్యా సాధ్యాలపై పరిశీలన మాత్రం జరిపిస్తున్నారు.

* * *

ప్రపంచ బ్యాంకు నుంచి 10 వేల కోట్ల రూపాయల మేరకు అప్పు పుట్టించ డానికి రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్ని స్తూంది. అంత మొత్తం నిధులు సమకూరితే రాష్ట్ర ఆర్థిక స్వరూపమే మార్చి వేయ వచ్చునన్నది ముఖ్య మంత్రి ఆశ. కేంద్రం సహకరిస్తె – ఇందులో కొంతైనా అప్పు పుట్టించడం అలివౌతుంది. అందు కాయన దేవగౌడతో తన స్నేహం పునరుద్ధరించుకో వలసి వుంటుంది.

ఇంటింటా జమీన్‌రైతు

నెల్లూరులోని ప్రతి ఇంటిలో జమీన్ రైతు చదివేటట్లు చేయాలన్న బృహత్ ప్రయోగంలో – రెండవ ప్రత్యేక సంచిక రేపు ఉదయం 1 తేది పాఠకుల చేతికి అందు తుంది. నెల్లూరు, కోవూరులలో కేబుల్ టివి కనెక్షన్ వున్న ప్రతి ఇంటికీ పత్రిక చేర్చేందుకు ప్రయత్నం; కేబుల్ కనెక్షన్ వున్న వారందరూ తమ ప్రాంతం డిష్ ఆపరేటర్ పేరు, తమ ఇంటి పూర్తి చిరునామా తెల్పుగల్గితే పత్రిక సరఫరాకు సక్రమ ఏర్పాటు చేసే వీలుంటుంది.

నెల్లూరు టౌన్ బయట జిల్లాలోని ఏ గ్రామంలోనైనా, లేక దేశంలోని ఇతర నగరాలు, విదేశాలలోనైనా మీకు ముఖ్య స్నేహితులు, బంధువులు వుంటే వారి చిరునామాలు తెల్పండి. వారికి మీ తరపున న్యూఇయర్ గ్రీటింగ్స్‌తో పాటు, జమీన్‌రైతు ప్రధాన సంచికను నూతన సంవత్సర కానుకగా కొంత కాలం ఉచితంగా పంపుతాము.

– సంపాదకుడు

ఉపేంద్రలో ఏవో ఆలోచనలు?

విజయవాడ ఎమ్పీ శ్రీ పి. ఉపేంద్రకు ఏవేవో కొత్త ఆలోచనలు వస్తున్నట్లు ఢిల్లీ వదంతులు. తెలుగు దేశంలో వున్నప్పుడు ప్రధానిగా పివిని కాపాడ డానికి తన తోటి ఐదుగురు ఎమ్పీలను తీసుకొని బోర్డు త్రిప్పారాయన; అప్పుడు దేవగౌడతో ఆయన సాన్నిహిత్యం, తెలుగు దేశం ప్రస్తుత ఎమ్పీలతో చెట్టపట్టాలు వేస్తున్న తీరు చూస్తే భూమి గుండ్రంగా వుందన్న నిజం నిజమయ్యే ట్లుందని ఇంద్ర ప్రస్థ గూఢచారుల రహస్య నివేదిక. ఒకసారి దొంగగా మారిన వాడికి, ఇంకెన్ని సార్లయినా సంకోచం వుండదు కదా?

తిరుపతి ఎమ్పీ పార్లమెంట్ ధర్నా?

తిరుపతి ఎమ్పీ శ్రీ నెలవల సుబ్రహ్మణ్యం పార్లమెంట్ ఎదుట ధర్నా చేస్తానని ప్రధాన మంత్రికి అల్టిమేటం ఇచ్చారు. తిరుపతి – మద్రాసుల మధ్య కొత్త రైలు; మద్రాసు సబర్బన్ రైళ్ల నెల్లూరు వరకు పొడిగింపు ఆయన కోరికలు. రైల్వే మంత్రి చెప్పిన అబద్ధం తిరిగి చెప్పకుండా చెప్తుండడంతో ధర్నా తప్పేట్లు లేదని దేవగౌడను కలిసి విన్నవించారు. 3 తేది దాకా ఆగు. ఏదో ఒకటి చేద్దాం అని సముదాయించారట ఆ పెద్ద మనిషి; 3 తేది దాటగానే ధర్నా ఖాయ మంటున్నారు సుబ్రహ్మణ్యం; చూద్దాం!

అది 'పరాయధన్' - సుఖ్‌రాం శుక్రనీతి!

తన జిల్లాలో దొరికిన 4కోట్ల నల్లధనం మొత్తానికి కాంగ్రెస్ పార్టీ దేనని. ఆ డబ్బును తనకు ఎప్పుడు ఎవరు ఎలా అందజేసింది కోర్టులో వెల్లడిస్తానని మాజీ కేంద్ర కమ్యూనికేషన్ల శాఖామంత్రి శ్రీ సుఖరామ్ ఇటీవల ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. ఇంత డబ్బును అంత మొత్తంలో ఇంట్లో వుంచు కొనేటంత తెలివి తక్కువ దద్దమ్మను కాను నేను

నేటి భారతం

తిరుమూరు సుధాకర రెడ్డి

అని ఆయన చిర్రు బుర్రులాడారు. శ్రీమాన్ సుఖరామ్ అన్నట్టు అది పరాయధన్ అనే అనుకొందాం! తీరా రేపు కోర్టుకొచ్చి శ్రీవారు పరధ్యానంలో పడిపోయి 'నేనెరుగ, నేనెరుగ' అంటే ఏదిగతి?

కుక్కల ఆమరణదీక్ష

విశ్వాసానికి మారుపేరు కుక్క! చావులోనూ బ్రతుకులోనూ మనిషి పక్కనుండేది కుక్క! ఢిల్లీలోని కన్నాట్‌ప్లేస్ వద్ద గల హనుమాన్ మందిర్ వద్ద కుక్కల స్వామిభక్తిని నిరూపించే సంఘటన ఒకటి జరిగింది. మదన్‌లాల్ బాబా అనే సాధువు ఒకరు గత పదేళ్ళుగా ఒక డజన్ వీధి కుక్కలను పెంచి పోషిస్తున్నాడు. అతను యాచించి తెచ్చుకొన్న తిండిని ఆ కుక్కలతో పంచుకొనేవారు. వాటికి స్నాన పానాదులు కూడా స్వయంగా అమర్చేవారు. ఆ పేద సాధువు వెంట ఎప్పుడూ కుక్కల సైన్యం వుండేది. ఇటీవల ఆ బాబా హఠాత్తుగా మరణించారు. కుక్కల శోకానికి అంతే లేకుండా పోయింది. అవి తమ యజమానిని స్మశానం వరకూ వెంటబడిందాయి. ఆపైన కూడా అయిన్నీ అనుసరించాలను కున్నాయేమో, తిండి తినడం మానేసి సామూహికంగా పస్తులుంటున్నాయి. వాటికి తిండి పెట్టాలని చేసిన ప్రయత్నాలు ఫలించటం లేదు. ఆ ప్రాంతం వారిని ఈ సంఘటన ఆశ్చర్య పరుస్తోంది.

'హంతక' జర్నలిస్టులు!

తన్ను హత్య చేసేందుకు జర్నలిస్టుల వేషంలో కొందరు వస్తున్నారని సమాచారం అందింది. అందువల్ల జర్నలిస్టుల్ని చూసి జడుసుకొని వారిని తరిమి కొట్టానే గాని, నిజంగా వాళ్లను కొట్టలేదు సుమండీ! అని బోనెక్కి వాంగ్మూలం ఇచ్చారు కాన్షీరాం గారు. అయితే ఇది జరిగింది ప్రభుత్వ కోర్టులో కాదు - జీటీవి వారి 'ఆప్ కా అదాలత్' అనే ప్రజా కోర్టులో! మొత్తానికి కథలు అల్లడంలో జర్నలిస్టులను

[illegible]

కెనరా బ్యాంకు కూడా ప్రజలను దగా చేసింది!

ప్రజలను మోసగించడం లేదా అన్యాయం చేయడంలో ప్రైవేటు వ్యాపార సంస్థలకు ప్రభుత్వ రంగ సంస్థలూ ఏ మాత్రం తీసిపోవడం లేదు. ఎంతో ప్రతిష్టాకరమైన కెనరా బ్యాంకు సైతం ఈ కోవలో చేరిపోబో తున్నది. కెనరా బ్యాంకు తరఫున 1990 సంవత్సరంలో కెన్‌స్టార్ 90 పేరిట ఏర్పరచిన మ్యూచ్యువల్ ఫండ్ ప్రజలకు 600 కోట్ల రూపాయల మేర టోపీ పెట్టబో తూంది.

మ్యూచ్యువల్ ఫండ్స్ పట్ల ప్రజలలో విపరీతమైన మోజు వున్న సమయంలో పబ్లిక్ ఇష్యూకు వచ్చారు వీరు; వెయ్యి కోట్లకు పైగా దండు కున్నారు. ఆ సమయంలో వారు జారీ చేసిన ఆఫర్ డాక్యుమెంట్ ప్రకారం - డిసెంబరు 1995 నాటికి ప్రతి రూ.10ల యూనిట్‌కు రూ.23లు చెల్లించాలి. ఆ ప్రకారం తమ ప్రాస్పెక్టస్‌లో హామీ ఇచ్చారు. ఆ చెల్లింపు చేయవలసిన సమయం ఇప్పుడు వచ్చే సరికి - నిస్సంకోచంగా ముఖం చాటేస్తున్నారు. ఈ స్కీం క్రింద యూనిట్ల నెట్ అసెట్ వాల్యూ రూ.13ల ప్రాంతంలో వుంది కాబట్టి, ఆ విలువే చెల్లిస్తాము తప్ప, ముందుగా హామీ ఇచ్చినట్లు రూ.23లు చెల్లించ లేమని ప్రకటించారు. ఇటీవల బెంగుళూరులో ఒక సమావేశం జరిపి ఈ విషయం తేల్చి చెప్పారు.

ఇది చాలా అన్యాయం. షేర్ మార్కెట్ బాగాలేదు కాబట్టి ఎన్ఏవి తక్కువగా వుందని, చెప్పిన మొత్తంలో కోత పెడుతున్నారు; అదే షేర్ మార్కెట్ పుంజుకొని ఎన్ఏవి రూ.30లో లేదా రూ.40లో అయితే వీరు ప్రజలకు చెప్పిన మొత్తం కంటె ఒక్క పైసా అదనంగా చెల్లిస్తారా? ప్రజలకు ద్రోహం చేయడంలో ప్రైవేటు సంస్థకు, దీనికి ఇంక ఏ తేడా మిగిలి వుంటుంది చెప్పండి? ఈ అన్యాయ వైఖరిపై పలువురు ఇన్వెస్టర్లు సెబికి ఫిర్యాదు చేశారు.

షేర్‌లోకం

డా. ఎ. దుర్గాప్రసాద్

ఇదిట్లానే పెట్టుకొని కెనరా బ్యాంకు 336 కోట్ల రూపాయల పబ్లిక్ ఇష్యూ విడుదల చేయబోతూంది. ఇంచుమించు 120 నుంచి 140 రూపాయల ప్రీమియంతో ఇష్యూ జారీ చేస్తున్నారు. బ్యాంకు వరకు ఆర్థికాంశాలు బాగానే వున్నాయి. రూ.97లు బుక్ వాల్యూ, 7 నుంచి 8 వరకు ఇపిఎస్ వున్నాయి. అయితే కెన్‌స్టార్ 90 స్కీం క్రింద ఇన్వెస్టర్లకు రూ.23ల లెక్కన చెల్లించ వలసి వస్తే బ్యాంకు ఆర్థిక ఫలితాలూ తారుమారై పోతాయి. పబ్లిక్ ఇష్యూ డబ్బు కూడా చాలదు. షేర్ వాల్యూ పతనమై పోతుంది.

ఇప్పుడున్న మార్కెట్ పరిస్థితులలో ఏ బ్యాంక్ షేర్ అయినా కొనడం దండగ. కొంత కాలంపాటు నిగ్రహం వహించడం మంచిది!

* * *

మద్రాసు స్టాక్ బ్రోకర్లు వ్యాపారాలు లేక ఈగలు తోలుకొంటున్నారు. 20 మంది తమ స్టాక్ ఎక్స్ఛేంజి కార్డులు అమ్మడానికి రెడీగా వున్నారు; కాని కొనేవారు లేరు. గతంలో ఇవి ఒక్కొక్కటి 50 లక్షలకు వెలపోయేవి.

* * *

బ్యాంక్ ఆఫ్ ఇండియా 750 కోట్లతో జనవరి 20 తేది ప్రాంతంలో పబ్లిక్ ఇష్యూకు వస్తుంది; ప్రీమియం రూ.40.00లు.

* * *

దేనా బ్యాంకు పబ్లిక్ ఇష్యూకు సాధారణ ఇన్వెస్టర్లు పెద్దగా దరఖాస్తు చేయలేదు; ఇతర బ్యాంకులు ఆర్థిక సంస్థలు కలిసి 60 శాతం - ఆ బ్యాంకు ఖాతాదారులకే అప్పులిచ్చి వారిచేతనే తతిమా 40 శాతం షేర్లు కొనిపించారు.

* * *

మాజీ ప్రధాని పివి ప్రధాన నిందితుడైన జెఎంఎం కేసులో వీడియోకాన్ అధినేత వేణుగోపాల ధూత్ నిజం చెప్పేశారు. ఈ ఎమ్మెల్ల కొనుగోలుకు సతీష్ శర్మ ద్వారా పలుసార్లు తాను డబ్బు పంపినట్లు సిబిఐ ముందు ఒప్పుకున్నారు.

విషాదంలో రాజకీయ వినోదం

ఉభయ గోదావరి జిల్లాల తుఫాన్ బీభత్సం నష్టాల విషయంలో ప్రధాని దేవగౌడ, ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడుల మధ్య నడుస్తున్న రాజకీయ వివాదం అత్యంత జుగుప్సాకరంగా వుంది. వారి ప్రకటనలు, వ్యాఖ్యలు ప్రభుత్వాధి నేతల స్థాయిలో లేవు.

తుఫాన్ నష్టాన్ని గోరంతలు కొండంతలుగా చూపి కేంద్రం నుంచి నిధులు దోచుక పోవాలని ముఖ్య మంత్రి ఎత్తులు వేస్తున్నారని దేవగౌడకు మొదటి నుంచి సందేహం. ఆయనా సంగతి దాచుకోలేదు కూడా! పలు సందర్భాలలో పలువురి దగ్గర ఈ విషయమై వ్యాఖ్యలు చేశాడు. చంద్ర బాబు కొంచెం మెలుకువగా ప్రవర్తించి వుంటే ఈ సమస్య సులువుగా పరిష్కారమై వుండేది. కాని ఆయనా కొంచెం అతిగానే వెళ్లాడు. దేవగౌడ ప్రభుత్వం తన పార్టీ మద్దతుతో నిలిచి వుంది కాబట్టి తాను ఆ పంచకూళ్ల కషాయం కూటమికి కన్వీనరుని కాబట్టి తాను ఏది చెప్తే ప్రధాని ఆ మాట వింటాడనే, వినాలనే ధోరణిలో వ్యవహరించాడు ముఖ్య మంత్రి. ఫలితం ఈ దురదృష్టకర పరిణామం.

తుఫాన్ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం పలుమార్లు నష్టం అంచనాలు పెంచింది. కాగితాల మీద అది పనిగా అంకెలు, సంఖ్యలు మార్చుకొంటూ వెళ్లారు. సాక్షాత్తు ముఖ్య మంత్రి సమక్షంలోనే ఢిల్లీలో అధికారులు ఈ విషయం ఎత్తి చూపారు. 1990లో ఆరు జిల్లాలు తుఫాన్ తాకిడికి గురై, లక్ష పశువులు చనిపోయి, 4 లక్షల ఎకరాలలో పంట నష్టమై నప్పుడూ రాష్ట్ర ప్రభుత్వం ఇంత నష్టం చూపలేదు. ఇప్పుడు కేవలం తూర్పు గోదావరి జిల్లాలోని కోనసీమ ప్రాంతంలోనే తుఫాన్ విధ్వంసం సృష్టించింది. పశ్చిమ గోదావరిలో ఒక భాగం మాత్రమే దెబ్బ తిన్నది. ప్రాణ నష్టం కేవలం ప్రభుత్వ వైఫల్యమే నన్నది రుజువై పోయింది. అధికారులు ముందు జాగ్రత్త పడివుంటే చావుల సంఖ్య వంద దాటేది కాదనడం వాస్తవం. ఇంకొక ప్రక్క ఆస్తులు, తోటలు, పంట నష్టంపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికీ సమగ్ర సర్వే నిర్వహించ లేదు. హైదరాబాదులో కూర్చుని కాగితాలపై లెక్కలు వ్రాసి, ఢిల్లీకి పంపేశారు. తుఫాన్ సాకు చూపించి అధిక మొత్తంలో నిధులు రాబట్టి, రాష్ట్ర ప్రభుత్వాన్ని అప్పుల బారి నుంచి రక్షించు కోవాలన్నది ముఖ్య మంత్రి ప్రయత్నమనే సందేహం ప్రతి ఒక్కరిలోనూ వుంది. అందువల్లే దేవగౌడ, ఆయన ప్రభుత్వాధికారులు అంత స్పష్టంగా చంద్రబాబు నివేదికలు, నిధుల కోరికలను తిరస్కరించారు.

ముఖ్య మంత్రి కొంచెం సంయమనంతో వ్యవహరించి, కేంద్రంతో సానుకూలంగా చర్చలు జరిపి వుంటే పరిస్థితి వేరుగా వుండేది. కాని ఆయన పంతానికి పోయి, తన ఎమ్పీలను దేవగౌడ పైకి ఉసిగొల్పారు. పార్లమెంటులో రచ్చ చేయమని ఆదేశించారు. తన ప్రభుత్వంలో భాగస్వాములుగా వుండి, తన ప్రభుత్వం పైనే దాడికి రావడం దేవగౌడను కష్ట పెట్టింది. ఇదంతా తనను బ్లాక్‌మెయిల్ చేయడానికి వేసే ఎత్తులని భావించా రాయన. అందువల్లే ఆదే పార్లమెంటులో చంద్ర బాబు తుఫాన్ నష్టాన్ని రాజకీయం చేస్తున్నారని నేరుగా వ్యాఖ్యానిం చేశారు.

జమీన్‌రైతు

ఈ వ్యాఖ్యల వల్ల ఏమి జరుగు తుందనేది అప్రస్తుతం; అసలా పరిస్థితి తెచ్చు కోవడమే మూర్ఖత్వం. దేవగౌడ నిధులిస్తే తన జేబులో నుంచి ఇవ్వడు; చంద్ర బాబు అధికంగా నిధులు రాబడితే తన ఇంటికి తీసుక వెళ్లడు. ఇద్దరి అజమాయిషీ ప్రజాధనం పైనే! అందువల్ల ఇందులో వ్యక్తిగత విద్వేషాలు అనవసరం. తుఫాన్లు, కరువుల వంటి విపత్తులు వచ్చినప్పుడు కేంద్ర, రాష్ట్రాల బాధ్యతల పట్ల స్పష్టమైన, సవివరమైన మార్గదర్శక సూత్రావళి వుంటే ఇటువంటి సమస్యలు తలెత్తవు. పదవ ఆర్థిక సంఘం కొన్ని నిర్దేశాలు చేసి వున్నప్పటికీ, అవి రాష్ట్రాలను సంతృప్తి పరచడం లేదు.

ఒక రాష్ట్ర ప్రభుత్వం చెప్పే మాటలను కేంద్ర ప్రభుత్వం విశ్వసించ లేకపోవడ మన్నది చాలా అసహ్య కరమైన పరిస్థితి. ఈ తప్పు మరొకసారి పునరావృతం కాకుండా ముఖ్య మంత్రి జాగ్రత్త పడడం అవసరం. రాష్ట్రానికి ఎక్కువ నిధులు తేవాలన్నది ఆయన సంకల్పం కావచ్చు; కాని అది అసత్యాలతో, విశ్వాస రాహిత్యంతో జరిగితే దివాలా కోరుతన మన్నించు కొంటుంది తప్ప, సమర్థత కాబోదు. ఆ పరిస్థితి ప్రజలకూ అవమానమే.

జమీన్‌రైతు

29.11.46

పేజీలు:8 వెల: 0-1-6

50 ఏళ్ళ క్రితం ఈ వారం

సుభాష్‌బోసుకు జోహార్లు

నిర్యాణం చెందిన జాతీయ నాయకులకు జోహార్లకు సంబంధించిన తీర్మానంలో శ్రీ సుభాష్‌బోసు పేరును చేర్చక పోవడానికి కారణాన్ని తెలుపుచూ, కాంగ్రెసు మహాసభ సమాప్తి సందర్భంలో తాను చేసిన ఉపన్యాసంలో రాష్ట్రపతి ఆచార్య కృపలాని ఇలా అన్నారు.

"ఆయన యావద్భారత నాయకుడు; ఆయనను ఒక పార్టీ నాయకునిగా భావించడం అనుచితం.

శ్రీ సుభాష్ బోసు పార్వర్డు బ్లాకుగాని, అజాద్ హింద్ ఫౌజ్ గాని లేదా ఏ ఇతివార వర్గానికి మాత్రమే గాని చెందినవాడు కాదు - ఆయన భారత దేశానికే చెందినవాడు; భారత జాతికే ఆయన నాయకుడు. ఆ జాతి క్షేమం కోసమే ఆయన పని చేశాడు. ఆ జాతి క్షేమం కోసమే ఆయన నేటికీ జీవించి ఉన్నారనే నేను ఆశిస్తున్నాను".

వామపక్షం వాడే

"గాంధీయు"డని ఆయనను అనడానికి వీల్లేదు. నిజానికి గాంధీ తత్త్వం కంటె గాంధీ వ్యక్తిత్వం మీదే ఆయనకు భక్తి ప్రపత్తు లెక్కువ. గాంధీకి అనుయాయుల్లో కుడి, ఎడమ, మధ్యమ పక్షివాడు కింత మంది ఎన్నదగాలుగా ఉన్నా, కృపలానీ మొదటి నుంచి వామ పక్షీయుడుగానే నిలిచి యున్నాడు.

నెల్లూరు ముచ్చట్లు

రంగనాయకుల పేట గోపురానికి ముందు ప్రక్క దక్షిణంగా ఉండే రెకకర్ దేవాలయంలో హిందీని 22తేది సా. 3 గంటలప్పుడు మహమ్మద్ అబ్దుల్ బాషా ఎత్తుకొని వెళ్తుంటే, వీధిలో డ్యూటిలో ఉన్న రిజర్వు కానిస్టేబుల్ పట్టుకొన్నాడు. ముస్లింలు అదరక్కడ చేరి వదల మంటే వదల్లేదు. తర్వాత ఒక ముస్లిం ఆ పట్టుకొన్న H.C.నెం.416ను కణత వద్ద కత్తితో పొడిచి దొరక్కుండా వెళ్లారు. ఒక విచిత్రం - పొడిచిన వ్యక్తి, పొడిపించు కొన్న వ్యక్తి - ఇద్దరూ ముస్లింలేనట. అదె తేలా!! ఇది పరిశుద్ధమైన చోరీ వ్యవహారమే గాని, హిందూ ముస్లిం తకరరు కాదు.

***

స్టోన్‌హవుసు పేటలో - ఘంటసాల వీధిలో 25తేది ఉ.4 గంటలప్పుడు ఒక శెట్టిగారి పసారా కాలింది. అక్కడ అగ్నిదేవుడు కూడా లిల్‌ఖుల్ హిందువే కాబట్టి పరాయి వందలకేమీ అపకారం లేదు.

***

14తేది రాత్రి తిరుత్తని వద్ద పురుషోత్తమ రావు వద్ద 38గజాల

కొరవ 10 పేజీలో

పన్నులు కట్టకపోతే పైనబడేవాళ్లు రోడ్లు బాగులేకుంటే పట్టించుకోరేమి?

నెల్లూరు రోడ్లు సరకానికి రహదార్లు అన్నట్లున్నాయి. జిల్లాలో ఘనంగా చెప్పుకొనే నేషనల్ హైవే దుస్థితి ఈ వైనాన్ని నిరూపిస్తున్నది. ఆత్మకూరు బస్టాండు నుండి అయ్యప్పగుడి దాకా ప్రయాణిస్తే చాలు - శరీరంలో అవయవాలన్నీ పట్టుసడలి పోతున్నాయి. హృద్రోగులైతే ఊపిరి పోతుందేమో? మోకాటి లోతుగుంటల్లో నిలిచిన నీళ్లలో దూసుకొన్న వాహనాలు పాదచారులపై పన్నీటిని చిలకరిస్తాయి. ఇక పోగుపడ్డ చెత్తను గురించి చెప్పనవసరం లేదు.

ఎందరెన్ని విధాల దూరేకినట్లు ఏకి పారేసినా ఏలిన వారికి చీమకుట్టి నట్లయినా ఉండదు. ఎంతగా మొత్తుకున్నా చెవిటికి శంఖు ఊదినట్లె వుంది. తవుడు కొంటూ నడిచే గుడ్డివాడైనా మిట్ట పల్లాలు ఎక్కతెక్కడున్నాయో తెలుసుకో గలడు కాని కళ్లున్న మన నాయకమ్మన్యులకు మాత్రం లోకం కన్పడడం లేదు. పన్ను చెల్లించడం కొంత ఆలస్యమైతే ఒంటికాలి మీద వస్తారు; మరి ప్రజావసరాలంటె ఎందుకీ నిర్లక్ష్యం?

ఒక్కసారి మునిసిపల్ ఛైర్మన్‌గారు నిప్పో ఎదురుగా ఉన్నరోడ్లలో నడిస్తే తెలుస్తుంది. మన రోడ్ల కథ కమామీషు. తెలుసు కొంటె చాలదు; తగిన చర్యలు తీసుకోవాలి

నెల్లూరు నెల్లూరు సరోజ

జనవాణి

ఇంజనీర్లందరూ దొంగలా?

"ఓడు ఓడు అంటె కంచె ఓడు" అన్నట్లు అందరు ఇంజనీర్లను - గాడిదను గుర్రాన్ని ఒకే గాట కట్టినట్లు - అవినీతి పరులనడం భావ్యం కాదు. సాంకేతికంగా ఓనమాలు తెలియని వ్యవసాయ, పశుసంవర్ధక శాఖల అధికార్లు ఇంజనీర్లపై పెత్తనం చెలాయించడం శోచనీయం కాదా? క్రింద ఇంజనీర్లు దోషులైతే శిక్షించడానికి పై ఇంజనీర్లున్నారు కదా? విజిలెన్స్ వాళ్లూ ఉండనే ఉన్నారు. ఇటీవల కలెక్టరు ఒక పిడబ్ల్యూడి ఎజిని సస్పెండు చేస్తే ట్రిబ్యునల్ స్టే యిచ్చిన సంగతి గుర్తుంటె మంచిది. ఆవేశానికి లోనూకాక సంబంధిత డిపార్టుమెంటులను బాగు పరిస్తే మంచిది.

నెల్లూరు టి.వి.నారాయణ

"మొల్ల" నాటకం బాగుంది

నవంబరు 21తేది రాత్రి 9-30 గంటలకు విజయవాడ ఆకాశవాణి కేంద్రం ప్రసారం చేసిన శ్రీ గ్రిద్దలూరు గోపాలరావు గారి మొల్ల నాటకం చాలా చక్కగా ఉంది. మొల్ల పాత్రధారిణి ఇందిర, రామశర్మ పాత్రధారి రఘురామయ్యలు ఆయా

కొరవ 10 పేజీలో

పచ్చని వృక్షం మాగుంట!

[illegible]

మద్రాసు సభలో స్మృతి ప్రశంస

[illegible]

ఎన్నెస్కే సంతాపసభ

[illegible]

టౌన్‌లో సిమెంట్ రోడ్లు

[illegible]

నెల్లూరు క్లబ్ ఔదార్యం

[illegible]

నెల్లూరు సంగతులు

[illegible]

విద్యానికేతన్ రు.8000ల విరాళం

[illegible]

విడవలూరు కళాశాలలో "కవికోకిల" జయంతి

[illegible]

కొరవ 11 పేజీలో

ఎన్.వి.రెడ్డి ఫ్యాషన్ కేర్ ప్రారంభోత్సవం

[illegible]

[illegible]

కావలి కండక్టర్‌ను ఎంత పొగిడినా తక్కువే!

[illegible]

సమరయోధుల వితరణ

[illegible]

ముస్లింలను యాతన పెడుతున్న యల్లాయపాళెం కామ్రేడ్స్

[illegible]

'పత్రికల వద్దకే వెళ్లి వైద్యం చేయించుకోండి'

[illegible]

ఒక మహిళా డాక్టర్ హేళన

[illegible]

జిల్లావార్తలు

[illegible]

కొరవ 7 పేజీలో





ఆయిల్ పామ్ రైతుసోదరులకు

ఆహ్వానము

"ఆయిల్ పామ్ అభివృద్ధి కార్యక్రమం" లో భాగంగా మేము యేర్పాటు చేయవలసిన "పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ" నిర్మాణం పూర్తయిన శుభసందర్భమున మరియు మా "ఆయిల్ పామ్ నర్సరీ"లో పెంచిన తొలి "ఆయిల్ పామ్ మొక్క"ను రైతులకు విడుదల చేయు శుభసందర్భముగాను నెల్లూరు జిల్లా, మనుబోలు గ్రామములోని మా ఫ్యాక్టరీ ఆవరణములో, సోమవారము, 2-12-96, ఉదయం 9-00 గంటల నుండి 9-30 గంటల మధ్య మేము యేర్పాటు చేసిన కార్య క్రమమునకు మీరు తప్పక విచ్చేయవలసినదిగా ప్రార్థన.

మీ

సింహపురి ఆగ్రో ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్.

(ఆయిల్ పామ్ ప్రాజెక్ట్)

ఫ్యాక్టరి మరియు నర్సరి

మనుబోలు గ్రామం, మనుబోలు మండలం,
నెల్లూరు జిల్లా. ఫోన్: 08624 - 39273.

ఆఫీసు

7 & 8, జె.కె. కాలనీ, పొదలకూరు రోడ్డు,
నెల్లూరు - 524 004. ఫోన్: 0861 - 25550, 29423.

నెల్లూరు నలుచెరగుల్లో

విలక్షణుడు

తుఫాన్ ప్రమాదం పొంచి వుంది!

నెల్లూరు జిల్లాకు తుఫాన్ ప్రమాదం పొంచి వుంది. మద్రాసుకు ఆగ్నేయంగా 400 కిలోమీటర్ల దూరంలో ఒక వాయుగుండం ప్రళయ భీకరంగా తుఫాన్ సృష్టిస్తోంది. అది ఏ క్షణంలోనైనా నెల్లూరుకు రావచ్చునని నిన్నటి (28 తేది) నుంచి అధికారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ఎదురు చూస్తున్నారు. అది ముందుకు రావడం లేదు. వెనక్కు వెళ్లడం లేదు. సముద్రంలోనే నిలబడి వుంది.

అయితే నిన్నటి వరకు (29 తేది సాయంత్రం) వాతావరణంలో మార్పు కన్పడడం లేదు. మూగ ఎండ కాస్తోంది; చలి మాత్రం పెరిగింది; చినుకు వాన రాలలేదు. ఆ తుఫానేదో సముద్రంలోనే కురిసి, సమసిపోతే దేముడికి దండం పెట్టుకోవచ్చు. ఒడ్డుకు వచ్చిందో — విధ్వంసమే! చెరువులన్నీ నిండుగా వున్నాయి; మట్టి గోడల ఇళ్లు నానిపోయి వున్నాయి; రోడ్లు ఛిద్రాలుగా తయారై వున్నాయి; కాలువల్లోనూ ఇంకా పుష్కలంగా నీరు పారుతోంది. ఈ స్థితిలో మళ్లీ తుఫాన్ వస్తే — ఆ విలయం వూహించలేము. రాకనే ఆశిద్దాం!

జనార్దనరెడ్డి

మాజీ ముఖ్యమంత్రి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు శ్రీ నేదురుమల్లి జనార్దన రెడ్డి నెల్లూరు జిల్లాలో పర్యటిస్తున్నారు; రేపు (30 తేది) నెల్లూరు రానున్నారు.

పామోలిన్ స్వాహా — కిరోసిన్ ఉపోసన!

తుఫాన్ కోటా క్రింద అదనంగా విడుదల చేసిన పామోలిన్ మానెలో రెండు లక్షల లీటర్ల వరకు డీలర్లు, అధికార్లు కలిసి స్వాహా చేసేసినట్లు రుజువైంది. విజిలెన్స్ అధికారులకు దర్యాప్తు బాధ్యత అప్పగించారు — కలెక్టర్ డాక్టర్ ఓ. సాంబశివ రావు గారు. ఈ తీగ లాగితే — కిరోసిన్ డొంక కదిలింది. నెల్లూరు జిల్లాకు కేటాయించిన లక్షలాది లీటర్ల కిరోసిన్ అసలు డీలర్ల వద్దకు పోకుండానే స్టాకిస్టు, సివిల్ సప్లయిస్ అధికార్లు కలిసి అగస్త్యుడు సముద్రాన్ని ఔపోశన పట్టినట్లు మాయం చేసేశారట. రూ.3.00ల లెక్కన వచ్చే తెల్ల కిరోసిన్‌ను రూ.7.00ల లెక్కన ఓపెన్ మార్కెట్‌లో విక్రయించి కోటి రూపాయల పైన ఒకే ఒక్క వారంలో కొల్లగొట్టారు వీరు. పాపం డిపో డీలర్లు నోరు పెట్టకుండా పీపాకు (200 లీటర్లు) రూ.300ల లెక్కన లాభం పంచి పెట్టారట. కిరోసిన్ స్వాహా ఇది ప్రథమం కాదని, ప్రతినెలా జరిగిపోతూ వుందని చెప్తున్నారు.

దీనిపై సైతం విజిలెన్స్ దర్యాప్తుకు ఆదేశించారు. కాని, తెలుగు దేశం నేతలు పలువురిని ఆ స్టాకిస్టు టోకున కొనుగోలు చేసి, దర్యాప్తుకు అడుగడుగునా ఆటంకాలు కల్పిస్తున్నారట; అధికార్లపై తీవ్రమైన వత్తిడి తెస్తున్నారు. ఒక్క నెలలో ఒక కోటి తిని అరగించుకున్న వారికి ఒకరిద్దరు అధికార్లను, నాయకులను కొనుగోలు చేయడం పెద్ద పనికాదు కదా? కలెక్టర్ గారు ఈ స్వాహా స్వాములను పట్టి, చట్టానికి అప్పగించాలని గట్టి సంకల్పంతో వున్నట్లున్నారు. కాని ఆయన పట్టుదల నెరవేరు తుందనే నమ్మకం కలగడం లేదు. జిల్లాలో డీలర్ల పవరు, పలుకుబడి అటువంటివి. చూద్దాం — ఎవరిది పైచేయి అవుతుందో!

బ్యాంక్ ఆఫ్ బరోడా పబ్లిక్ ఇష్యూ సభ

డిసెంబర్ 5 తేది తమ బ్యాంకు తరఫున జారీ కానున్న పబ్లిక్ ఇష్యూ ప్రచారం కోసం 23 తేది నెల్లూరు బ్యాంక్ ఆఫ్ బరోడా బ్రాంచి ఒక సభ జరిపింది. ఎజిఎం డాక్టర్ వివి చౌకీదారు ఇష్యూ విశేషాలు వివరించారు. సీనియర్ మేనేజర్ శ్రీ మనోహర్ రెడ్డి, బ్రాంచి మేనేజర్ శ్రీ అనిల్ కుమార్ సభలో పాల్గొన్నారు.

1908 నుంచి, ఇంచు మించు తొంభై ఏళ్లుగా లాభం తప్ప నష్టం చవిచూడని తమ బ్యాంకు షేర్లు బంగారం వంటి విలువైనవని చెప్పారు డాక్టర్ చౌకీదారు.

వివేకానందరెడ్డి ప్రభాత సేవ

మునిసిపల్ ఛైర్మన్ శ్రీ ఆనం వివేకానంద రెడ్డికి వున్నట్లుండి ఏదో పూనకం వచ్చినట్లుంది. పొద్దు పొడవక ముందు నుంచి పొద్దుగుంకే దాకా టౌన్‌లోని వీధి వీధి తిరిగి పౌర సౌకర్యాలను పర్యవేక్షిస్తున్నారు. చలి, వానలనూ లెక్క పెట్టడం లేదు. ఛైర్మన్ ప్రభాత ప్రజాసేవ ప్రారంభించడంతో అధికారులకూ తప్పడం లేదు పాపం! తిట్టుకుంటూ, తుమ్ముకొంటూ వారూ మసక చీకట్లోనే రోడ్ల పైకి వచ్చేస్తున్నారు.

మునిసిపల్ ఛైర్మన్ పని చేయవలసిన తీరు ఇదే! మంచి దారిలోకి మళ్లిన వివేకానంద రెడ్డిని అభినందిద్దాం!

ప్రతిధ్వనిలో నెల్లూరు ఛైర్మన్

రాష్ట్రంలో మునిసిపాలిటీల పనితీరుపై ఈనాడు టెలివిజన్ నిర్వహించిన చర్చాగోష్ఠిలో నెల్లూరు చైర్మన్ శ్రీ ఆనం వివేకానంద రెడ్డి పాల్గొన్నారు. 1 తేది రాత్రి 7.30 గంటలకు ఈటివి ప్రతిధ్వనిలో ఆ కార్యక్రమం ప్రసారమౌ తుంది; ఆసక్తి కల్గిన వారు తిలకించవచ్చు.

రాఘవేంద్ర ఫైనాన్స్ కుంటిసాకులు

ఆడిటర్ పుండరీ కాక్షయ్య గారి ఆధ్వర్యంలో నడిచిన రాఘవేంద్ర ఫైనాన్స్‌కు డిపాజిట్లు ఇచ్చిన వారికి పంగనామం పెట్టే ప్రయత్నం జరుగు తూంది. దాదాపు 90 లక్షల రూపాయలు వీరు జనం నుంచి తక్కువ వడ్డీకి తెచ్చారట. అవి జామీనుప్రాయం కట్టలేమని; తనకున్న ఒక ఇల్లు అమ్మి, దానిపై వుండే ఋణాలా విడిపించి, రూపాయికి 15 పైసల లెక్కన ఇస్తాము — ఇష్టం వుంటే తీసుకు వెళ్లండి అన్నారట ఆయన.

ఈ అప్పులన్నీ పుండరీకాక్షం గారి బావమరిది రామకృష్ణ పేరుతో వున్నాయట. అందువల్ల తన ఆస్తులకు, వాటికి నిమిత్తం లేదని ఆయన వాదన. అప్పుగా తీసుకొన్న డబ్బు షేర్లపై పెట్టుబడి పెట్టడంతో, బాగా నష్టపోయామని వారి వాదం.

కానీ ఇది కేవలం కుంటిసాకు మాత్రమే. రాఘవేంద్ర ఫైనాన్స్ కంపెనీని 1992 లోనే మూసేశారు. అప్పటి వరకు ఈ కంపెనీకి షేర్ల వ్యాపారానికి సంబంధం లేదు. వీరు వ్యాపారంలో నష్టపోయిందీ లేదు. కంపెనీ మూతపడిన తర్వాతనే షేర్ల జూదం ప్రారంభమైంది. అది పుండరీకాక్షం గారి వ్యక్తిగత వ్యవహారం. ఈ డబ్బుతో ఆయన, ఆయన బావమరిది షేర్లతో ఆటలాడారు. కాని డిపాజిట్లు వాపసు చేయవలసి వచ్చేసరికి మాత్రం ఆ నష్టం కంపెనీపైకి త్రోసి, తమ స్వంత ఆస్తులు కాపాడు కొంటున్నారు. ఏమి న్యాయమండీ ఇది?

ఈ డిపాజిట్ల పంగనామం వివాదంలో కామాక్షి ఫైనాన్స్‌కు చెందిన శ్రీ చెరుకుపల్లి తిరుపాల్ రెడ్డి పేరూ వచ్చింది. కానీ ఈ ఎగవేతతో ఆయనకు సంబంధం లేదు. 92 వరకు రాఘవేంద్ర

కొరవ 7 పేజీలో

స్మృత్యంజలి

షేక్ గౌస్‌జాన్ బేగం

జననం: 1.5.56 -- మరణం: 24.10.96

ఓ భగవంతుడా నీవు అనే వాడివి ఉండి ఉంటె నాకు మరో జన్మను ప్రసాదిస్తె నా శ్రీమతి గౌస్ జాన్‌బేగంను, నా శ్రీమతిగా ప్రసాదించమని రెండు చేతులెత్తి నమస్కరిస్తున్నాను. సదా నీ జ్ఞాపకాలలో వుండే నీ భర్త

షేక్ మహబూబ్ బాషా (కలిచేడు)

కుమారులు: రఫీ -- రియాజ్

కుమార్తె: రెహనాబేగం   అత్త: కాలీబీబి

మరిది: ఖలీయాన్   మరదలు: నూర్జహాన్‌బేగం

కుమారుడు: రెహమాన్

1.12.96తేది ఆదివారం నెల్లూరులోని నా గృహంలో, 40రోజుల సర్వంతరం (చాలీసమా) జరుపబడును.

ఉత్తరక్రియలు

మాతల్లి

కూకటి అన్నపూర్ణమ్మ గారు

27.11.96తేది బుధవారం స్వర్గస్తురాలైనది

వారి కర్మక్రతువులు
7.12.96తేది శనివారం

నెల్లూరు, గాంధీనగర్(పొగతోట)లో
మా స్వగృహములో జరుగును.

కూకటి చంద్రశేఖరరెడ్డి
యరటపల్లి సరోజనమ్మ – జక్కా కామాక్షమ్మ

సంస్మృతి

మంచికి మారు పేరైన

మాగుంట సుబ్బరామరెడ్డి గారిని

మరచిపోవడం జరగదు.

--పెళ్లకూరు వసంతకుమార్ రెడ్డి

జిల్లావార్తలు

నాలుగవ పేజీ తరువాయి

ఆత్మీయంగా పదవులకాం మాకు ఎవ్వరిస్తా రన్నారు?" అని విరుచుకుపడ్డారట. కలెక్టరు గారు ఏ చర్య తీసుకోవాలో వేచిచూడాల్సిందే.

యదు సింహాలూ, కదలిరండి!

అని పిలుపు నిస్తున్నారు నెల్లూరు జిల్లా యాదవ సంఘీయులు. డిసెంబరు 1 నుండి 22 తేది వరకు అఖిల భారత యాదవ మహాసభ నెల్లూరు శాఖ జిల్లా వ్యాప్తంగా విస్తృత పర్యటనలు జరుప నిశ్చయించింది.

ఈ పర్యటనలో జిల్లా అధ్యక్షులు సర్వశ్రీ పలమాల నారాయణస్వామి యాదవ్, కార్యదర్శి యస్.యస్. యాదవ్, ఉపాధ్యక్షులు అల్లి పుల్లయ్య యాదవ్, అల్లం రాఘయ్య యాదవ్, రేగలగడ్డ సంజీవయ్య యాదవ్, కోశాధికారి యస్.వి. నారాయణ యాదవ్, కార్యదర్శులు టి.యస్. రాజశేఖర్ యాదవ్, యం. మోలాలి యాదవ్‌లు పాల్గొని ముఖ్య మండల కేంద్రాల్లో కమిటీలను ఏర్పాటు చేస్తారని, యాదవులందరూ సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

5 నెలలుగా జీతాలు లేవు

వెంకటగిరి పంచాయితీ పారిశుధ్య సిబ్బందికి 5 నెలలుగా జీతాలు లేవు. అందువల్ల పనివాళ్లు చాలా ఇక్కట్ల పాలౌతున్నారని సిబ్బంది నాయకుడు తిరుపతయ్య అంటున్నారు. గతంలో 3 నెలలు జీతాలు ఇవ్వకపోతే సిబ్బంది సమ్మెకు దిగింది. ఇది పునరావృతం కాకుండా జీతాలు వెంటనే చెల్లించాలంటున్నా రాయన.

ఆం.ప్ర రిటైర్డు టీచర్స్ సంఘం

23వ తేది నెల్లూరులో జరిగిన పై సంఘ సమావేశంలో అధ్యక్షుడు సంపత్ కుమార్ 8 మంది కార్యవర్గ సభ్యులను నియమించారు. వయస్సుతో నిమిత్తం లేకుండా పెన్షనర్లకు రైలు, బస్సు చార్జీలలో అర్ధ చార్జీ సౌకర్యం కలిగించాలని సమావేశం కోరింది.

నిజాయితీలేని మునిరెడ్డి

జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు శ్రీ వేనాటి మునిరెడ్డికి నిజాయితీ లేదని, రైతు లంటే గిట్టదని, సూళ్లూరు పేట కిసాన్ కాంగ్రెస్ కన్వీనరు కళత్తూరు మధుసూదన రెడ్డి అంటున్నారు.

భారీ వర్షాల వల్ల నష్ట పోయిన రైతులు దిక్కులేని పక్షులయ్యారు. పశువులకు మేతలు లేవు. ఎండు గడ్డి తడిసి పోయింది. పోసిన నారు మునిగి పోయింది. ఇసక మేట వేసిన పొలానికి ఎకరానికి రూ.1000లు చాలవు; కనీసం రూ.5000లు కావాలి. ప్రభుత్వమే తేజీల ద్వారా ఆ మేటలు తొలగించాలనే రైతుల ఆక్రందన. కష్ట నష్టాల పాలైన రైతులకు రుణాలు, పురుగు మందులు, విత్తనాలు ఉచితంగా పంచాలి. గతంలో సూళ్లూరు పేట, తడ, దొరవారి సత్రం మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించాలని ఉత్తుత్తి మాటలతో వేనాటి మునిరెడ్డి ప్రజలను నమ్మించి మోసం చేశారు. కాబట్టి మునిరెడ్డి తన సహకార బ్యాంకు పదవికి రాజీనామా ఇచ్చి రైతుల దగ్గరకు వచ్చి తన నిజాయితీ నిరూపించు కోవాలంటు న్నాడు మధుసూదన రెడ్డి.

పొలిటికల్ న్యూస్‌రిపోర్టర్ – ప్రారంభం

టామ్–టామ్ గ్రూప్ ప్రచురణ సంస్థ నుండి మర్లో పత్రిక 'పొలిటికల్ న్యూస్ రిపోర్టర్' అనే పేరుతో వెలువడింది. జాయింట్ కలెక్టరు శ్రీ నందూరి నాగేశ్వర రావు పత్రికను ఆవిష్కరించి, తొలి ప్రతిని జిల్లా రెవిన్యూ అధికారి శ్రీ కొడిపల్లి త్యాగరాజుకు అందజేశారు.

పత్రికల్లో 'ఎల్లో జర్నలిజం' కూడదని, వాస్తవాలను మాత్రమే రాయలని శ్రీ త్యాగరాజు అన్నారు.

ప్రజాస్వామ్యంలో పత్రికలు కీలకమైన పాత్ర వహిస్తాయని డి.ఎస్.పి. వెంకటరత్నం అన్నారు. ఇది పక్షపత్రిక. ప్రధాన సంపాదకుడు శ్రీ గుంటమడుగు సుబ్రహ్మణ్యరాజు; కార్యక్రమంలో ఆర్.డి.వో. శ్రీ ఆరోగ్యం కూడా పాల్గొన్నారు.

నెల్లూరుముచ్చట్లు

6 వ పేజీ తరువాయి

ఫైనాన్సులో తిరుపాలు రెడ్డి భాగస్తులేమీ కాదు; అప్పటికి కంపెనీకి నష్టం. పెద్ద లావాదేవీలు లేవు; ఆ తర్వాత ఆయన కంపెనీ నుంచి విడిపోయి వచ్చేశారు. పుండరీకాక్షం గారి వ్యక్తిగత బాకీల విషయంలో కంపెనీ పేరు, భాగస్తుల పేర్లు అనవసరంగా రచ్చకెక్కించారు, అంతే!

ఇతర ఫైనాన్సు కంపెనీల వలె ఇందులో సాధారణ ప్రజల డిపాజిట్లు లేవు; నల్లధనం పుష్కలంగా వున్న వారే అధికం. అందుకే పాపం వారు తేలుకుట్టిన దొంగల లాగా లోలోపల ఏడ్చుకొంటున్నారు.

డిసిసి తుఫాన్ నిధి

జిల్లా కాంగ్రెస్ తరఫున అధ్యక్షుడు శ్రీ ఆనం సంజీవరెడ్డి గారు భిక్షాటన జరిపి, తుఫాన్ సహాయ నిధి సేకరిస్తున్నారు. వీధుల్లో జోలె పట్టి తిరుగుతున్నా రాయన. అయితే చిల్లర కాసులు తప్ప, కరెన్సీ నోట్లు, రాలుతున్నట్లు లేదు.

ఇప్పట్లో రాజకీయ నాయకులను నమ్మి ఇటువంటి కార్యక్రమాలకు విరాళాలిచ్చే పిచ్చి జనం వుంటారా? నాయకుల చేతికి వచ్చిన డబ్బు బాధితులకు చేరుతుందనే గ్యారంటీ ఎక్కడుంది చెప్పండి? సంజీవ రెడ్డి గారిది వృధా ప్రయాసే!

ఎన్నెస్కె కన్నుమూశారు!

చారిత్రక పరిశోధకుడు, సాహితీవేత్త, పండితుడు, న్యాయవాది, పురావస్తు శాస్త్రజ్ఞుడు, కళాకారుడు శ్రీ నేలనూతల శ్రీకృష్ణమూర్తి కన్నుమూశారు.

ఎన్ఎస్‌కెగా అందరూ ఆప్యాయంగా పిలుచుకొనే ఆ బహుముఖ ప్రజ్ఞాశాలి మరణం నిజంగా బాధాకరమైన విషయం. ఆయనకు



సంపర్కం లేని రంగంలేదు, ఆయనకు తెలియని విషయం లేదు. నడిచే ఎన్‌సైక్లోపీడియాగా జీవిత చరమాంకం వరకు విజ్ఞాన గనులను త్రవ్వి, రాశిపోసిన ఘను డాయన. మూలపేటలోని ఆయన ఇల్లు ఒక సరస్వతీ నిలయం. ఎందరో పిహెచ్‌డి పండితులు ఆయన సమక్షంలో పిల్లికూనల వలె అణిగి మణిగి వుండేవారు. ఆయనతో కొద్దిసేపు మాట్లాడినా ప్రపంచం కళ్లముందు కదలాడినట్లు కొత్త విషయాలు తెలిసేవి. తేదులతో సహా ఎప్పుడెప్పటి సంగతులో గుర్తుంచుకో గల్గడం ఎన్నెస్కె విశిష్టత. తెలుగు, ఇంగ్లీషులలో ఆయన పాతిక గ్రంథాలు వ్రాశారు. చరిత్ర, నాటకం, సాహిత్యం, కళలు, సంగీతం, నృత్యం, శిల్పం, వేదాంతం మొదలైన అంశాలన్నింటి పైనా అసంఖ్యాక వ్యాసాలు వ్రాశారు. ఆయన వంటి విజ్ఞాని ఇక నెల్లూరులో మరొకరు లేరు; ఇప్పట్లో రాబోరు కూడా! ఆ మహావ్యక్తికి, మహిమాన్విత మూర్తికి మా జోహార్లు.

రాయి—తురాయి

* రామిరెడ్డి కవితాకోయిల గానం తెలంగాణా వరకు విస్తరించింది!

నవంబరు 23వ తేదీ కవికోకిల దువ్వూరు రామిరెడ్డి శత జయంతి సంబరాలు రంగరంగ వైభవంగా జరిగాయి. పురమందిరం తెలాశీరి నుండి వేదిక దాకా వెలుగుల విరజిమ్మే విద్యుద్దీపాలు కార్తీక పున్నమిని పులికి పున్నురాన్ని అనుమించింది. దాని కోటపులా పరిచిన ఎర్రతివాసి, దానిపై పవళించిన పూ బాలల పేరా పెదాల తులసింపులు తెలకిస్తుంటే తనువు పులకింత లెత్తింది. కవి జన వన్నెలుకుడు వసంతుడు రామిరెడ్డి మూరెళ్ల పంతగిలి తోడు నిలవాలని తొందరపడి ముందుగానే తన సందడి మొదలెట్టాడా - అన్న భ్రాంతిని కలిగించింది.

శ్రీ అగస్త్యరెడ్డి వెంకురెడ్డి అధ్యక్షవరణంతో బాటు సుదీర్ఘమైన ఆహూతుల జాబితాను వేదిక వద్దకు పంపించి... రామిరెడ్డిగారి సాహిత్య సర్వస్వాన్ని పునర్ముద్రించిన దానికి అవిరళమైన విరాళాలిచ్చి తోడ్పడిన వెరవాత అందరికీ పేరు పేరునా చేతులెత్తి కోతలు చెల్లించారు.

మాజీ శాసన సభ్యులు శ్రీ జె.కె.రెడ్డి సభను అధ్యక్షించారు. ప్రారంభోపన్యాసకులు డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి గారు, ముఖ్య అతిథి డాక్టర్ సి.నారాయణరెడ్డిగారు.

పంచాఙ్గమ్

జ్యేష్ఠ కార్తె

తేది 2 సోమవారం జ్యేష్ఠకార్తె ప్రారంభము.

ముహూర్తములు

తేది 5 గురువారము ఉదయము గంట 8.35ని.లకు ధనుర్లగ్నమున గృహారంభ, వ్యాపార, వివాహములకు

తేది 6 శుక్రవారము రాత్రి గంట 8.00లకు మిథునలగ్నమున వివాహ, గృహ ప్రవేశములకు సుముహూర్తము లున్నవి.

నవంబరు తిథులు

కార్తీక బహుళ

తే 30 శని పంచమి ప.గ. 2.13 వ

డిసెంబరు తిథులు

తే 1	ఆది షష్ఠి	ప.గ. 4.15 వ
తే 2	సోమ సప్తమి	రా.గ. 6.31 వ
తే 3	మంగళ అష్టమి	రా.గ. 8.33 వ
తే 4	బుధ నవమి	రా.గ. 10.23 వ
తే 5	గురు దశమి	రా.గ. 11.36 వ
తే 6	శుక్ర ఏకాదశి	రా.గ. 12.32 వ

స్వయంపాకుల శ్రీనివాసులు, ఎం.ఎ.,

అగ్నిమిత్ర

ముందుగా సన్మాన కార్యక్రమం. నిప్పో పిబిలిరెడ్డి గారు రాలేక పోయినందున ఆయన ప్రతినిధిగా వచ్చిన వారి కంపెనీ జీఎం సుబ్బారావు సన్మానాన్ని స్వీకరించారు. సన్మాన పత్రాన్ని కొండా బలరామిరెడ్డి చదివారు. పెనుగ అనంత పద్మనాభరెడ్డి సన్మాన పత్రాన్ని ప్రముఖ న్యాయవాది శ్రీ పి.వి.రమణారెడ్డి పఠించారు. తిక్కవరపు సుబ్బరామిరెడ్డి గారు కూడా అస్వస్థత వల్ల రాలేక పోయ్యారు.

బహు గ్రంథకర్త 'సింహపురి వృద్ధ సింహం' విమర్శ కాగ్రేసరుడు, మరుపూరు కోదండరామిరెడ్డి గారు, రామిరెడ్డి గారి సాహిత్య సర్వస్వాన్ని ఆమూల చూడంగా పరిశీలించి, పరిశోధించి "కవికోకిల జీవితము - సాహిత్యము" అనే పరమ ప్రామాణి గ్రంథాన్ని ఎన్నడో రచించిన కె.వి.రమణారెడ్డి గారు; డాక్టర్ కె. నరసింహారెడ్డి గారు, హిందూ విలేఖరి చుండి విశ్వనాథంగారు, కాకినాడ కళాశాల అధ్యాపకుడు డాక్టర్ ముప్పాళ్ళ వెంకట శివప్రసాద రావుగారు సన్మాన పురస్కృతులయ్యారు.

తమ ప్రారంభోపన్యాసంలో గోపాలరెడ్డి గారు రామిరెడ్డి గారితో తనకున్న పరిచయాన్ని ప్రస్తావించారు.

రామిరెడ్డి గారికి వార్ధక్యం తెలియదని, ప్రసన్నమైన పలుకులే ఆయనకు పెట్టని భూషణాలని ప్రశంసించారు. రామిరెడ్డి గారి వీలునామా ప్రకారం ఏటా ఒక సైంటిస్టును గౌరవించాలనీ; అందుకు గాను రు.30000/-లు యస్వీ యూనివర్సిటీలో జమచెయ్యాలని సూచించారు. రామిరెడ్డి కవితా కోయిల గానం నెల్లూరు నుండి తెలంగాణాకు వినబడిందనీ, నిజాం సంస్థానంలో కొల్హాపురం కొలువులో ఉన్న రాజా బహద్దూర్ వెంకట్రామిరెడ్డి గారు రామిరెడ్డి గారిని హైదరాబాదుకు పిలిపించుకొని సన్మానించారని చెప్పారు.

చివరన సి.నారాయణరెడ్డి గారి ప్రసంగం; నారాయణరెడ్డి గారి ఉపన్యాస సారాంశాన్ని వింటే ముందు ఆయన ప్రసంగ పరిధిని గురించి ఒక్క మాట-

డాక్టర్ నారాయణరెడ్డి గారిది నిలువెత్తు నిండైన విగ్రహం; ప్రతిభ పాటవాలు ఉంటే చక్కని స్వర సంస్కారం భగవంతుడు ఆయన కిచ్చిన వరం. ఈ రెంటికీ తోడుగా శబ్దప్రధానమైన చమత్కారాలు. వీటితో జన బాహుళ్యం జట్టును చేజిక్కించు కొంటారు. ఇక ఆ పట్టు నుండి విడిపించు కోవాలన్న ప్రయత్నమే ఉండదు. మంత్ర ముగ్ధులై పోతారు; ఉపన్యాసం పూర్తయిన తర్వాత పర్యాలోచిస్తే నారాయణరెడ్డి గారు విప్పిచెప్పిందీ, సవ్యంగా నిర్ధారించిందీ స్వల్పాతి స్వల్పం అనిపించక మానదు.

కృషీవల కవిత్వానికి రామిరెడ్డి గారే ఆద్యులు? ఆద్యులే కారు అందులో అసాధ్యులు కూడా; అది వేరే విషయం అనుకోండి. ఫ్రాన్స్, జర్మనీ దేశాల్లో పుట్టి ఇంగ్లండు దాకా పాకిన కాల్పనికోద్యమ ప్రభావం రామిరెడ్డి గారిపై ఉందన్నారు. రామిరెడ్డి పేరెత్తితే -ఆటాలుస స్ఫురించేది 'పానశాల' అన్నారు. కొన్ని కావ్యాలు జనబాహుళ్యంలోనికి చొచ్చుకొని పోతాయి. గంభీరమైన కావ్యాలు అట్లా పోలేవు అన్నారు. మరి సా...లో గాంభీర్యం లేనట్టేనా? అదే లేకుంటే రామిరెడ్డి దాన్ని తాగి ఉంటే చాలా? ఇత్యాది ప్రశ్నలు ప్రశ్నలుగానే మిగిలి పోతాయి మరి.

వర్డ్స్ వర్త్, ... కీట్స్, బర్న్స్ మొదలైన ఆంగ్ల కవులు కాల్పనికోద్యమ ప్రభావితులై కవితలు రాశారు. రామిరెడ్డి గారు పై ఆంగ్ల కవుల ప్రభావంతో కవితలు రాశారు. ప్రకృతి కవిత్వం, ప్రణయ కవిత్వం, భావ కవిత్వం, దేశభక్తి కవిత్వం, భక్తి కవిత్వం, గోపాలకుల కవిత్వం (Pastoral Poetry), మార్మిక కవిత్వం, ఎదిజీ ఇవన్నీ కూడ కాల్పనిక కవిత్వ శాఖలనీ, రామిరెడ్డి ఈ శాఖలన్నిటిలోనూ కైతలు అల్లినారని అన్నారు. Mystic Poetryని మార్మిక కవిత అని మొట్టమొదట అన్నవాడు రామిరెడ్డే నన్నారు. "జాతియతా నీ శక్తి యెంత" అనే రామిరెడ్డి పద్యాన్ని చదివి రాయప్రోలు వారి జాతీయత అహంకార దూషితమనీ, రామిరెడ్డి గారి జాతీయత ఆత్మ విశ్వాస ప్రేరకమని కె.వి.ఆర్ చెప్పిన మాటను పునరుద్ఘాటించారు.

చివరగా రామిరెడ్డిగారి సినిమా రంగ ప్రవేశాన్ని గురించి ఒక చిన్న ముచ్చట చెప్పి ముగించారు. శబ్దాల కూర్పులోను (శయ్య) శైలిలోను గ్రాంథిక గ్రంథులతో కూడిన పాటలు రాశారని అంటూ రామిరెడ్డి రాసిన ఒక సినిమా పాటను ఉదహరించారు. ఇట్లా గ్రాంథిక శైలిని వాటేసుకొన్న రామిరెడ్డి-

"పాలపిట్టను తేవా బంగారి బావా
నెమలి పింఛము తేవా నెరజాణ బావా"

అంటూ పల్లె పదాన్ని రాసి సినిమా పాటల్లో మాత్రం గ్రాంథికాన్ని వాడటం చిత్రమే నన్నారు. నిజానికి ఇందులో చిత్రమేమీ లేదు; సినిమా - జన సామాన్యానికి అతి చేరువైన దృశ్య మాధ్యమం; రామిరెడ్డి గారికి ముందే సినిమా రంగంలో పాటలకు ఒక ఒరవడి ఏర్పడి ఉందికూడా. అప్పటికే కే.కే. లాపీ ధర్మారావు, సముద్రాల రాఘవాచార్య వ్యావహారికంలో కమ్మని పాటలు రాసి జనాన్ని మెప్పిస్తున్నారు కూడా; అయినా రామిరెడ్డి "ఏలా సదయుస, ప్రోవ" వంటి కృతక దృతాంత గ్రాంథిక రూపాలలోనే పాటలు రాశారు. దీనికి కారణాలు ఊహించడం కష్టం కాదు.

తరువ 11 పేజీలో

మాటలతో ఆట - 32

■	1		■	2		■	3		■	4	5
6		■	7		■	8		■	9		
	■	10		■	11		■	12			■
■	13		■	14		■	15			■	16
17		■	18		■	19			■	20	
	■	21		■	22			■	23		■
■	24		■	25	■		■	26			■
27		■	28			■	29			■	30
	■	31			■	32			■	33	
34	35	■		■	36			■	37		■
■	38		■	39			■	40		■	41
42		■	43			■	44		■	45	

అడ్డం:

1. కాటుకతో చేసిన బొట్టు (2)
2. కొయ్యగిరిలు (2) 3. వ్యాపారం (2)
4. వార్షికం (2) 6. సాగను (2)
7. ఇంగ్లీషులో తుపాకి (2)
8. సోలుగారు; పాతకాలపు కొలమానం (2)
9. 'గాడు'కు అక్షరం చేర్చండి; వాయువు (3)
10. పరుసవేదిలో తెలిసిన వారు (2)
11. పత్రం (2)
12. తలలో పుట్టేది; ఆలోచన (3)
13. యుద్ధం (2)
14. వర్షం (2)
15. 'చలనము' అక్షరం తీస్తే మత్సరం (3)
17. యోగాదులు చెప్పే ప్రశ్న (2)
18. అపకారం (2)
19. ఒకరకమైన గడ్డి; దీని నారతో గోతాలు చేస్తారు (3)
20. వార్త (2)
21. నాలుబోగు (2)
22. స్వాగతములో వెళ్లిపోయినది (3)
23. బృహస్పతి భార్య (2)
24. హైదరాబాదులో నది (2)
26. ఒ కోమటిలో అక్షరం పోతే అన్నం (3)
27. దీనితో మద కరిచే కుప్పకూలడమే (2)
28. మన తలలో ఉండే గుజ్జు పదార్థం (3)
29. కొన్ని చిన్న చిన్న ఊళ్లకు కేంద్రమైన ఊరు (3)
31. "క"తో చలించడం (3)
32. కోరికలను నిలయం (3)
33. జత (2)
34. వంగడు ముంది అక్షరం పోగొంది; దుఃఖించు (2)
36. తనివారు; తృప్తి (3)
37. కాంతి (2)
38. అరణ్యంలో పొది (2)
39. రాముడు చంపిన రక్కసి (3)
40. బండిచక్రం దొర్లినందువల్ల ఏర్పడ్డ సన్నని బాట (2)
42. ధ్వని (2)
43. వివరములో కారణం (3)
44. పార్టు (2) 45. కట్ట (2)

నిలువు:

1. ఇంగ్లీషులో ధర (2)
2. దారి (2)
3. అపాయిని (2)
4. దయం (3) 5. దాసిత (2)
6. 'వేత' కాదు పక్షిగాడు (2)
7. దూరం (2)
8. జంటుగాను కాను (2)
9. చిన్నమెత్తగి చేసి వస్తుంది (3)
10. నదివేదిలో వ్యాపార విశేషం (2)
11. ఉద్దగడ్డ (2) 12. శ్వాసము (3)
13. హైలెక్ తీసుకొనే కొలత (2)
14. సహాయం (2)
15. పొమ్ము (3)
16. జత (2)
17. సోయగంలో పారదైన - కన్నులు (2)
18. చింత (2)
19. యత్నము చెక్కిన (3)
20. వినసత్ర (3)
21. దాస్యం చేసేది (2)
23. ధర్మవ్యాధి (3)
24. గుంపు (2)
25. చెరలు కాదు; ఆకాశం (3)
26. తెలివు (3)
27. విస్తారమైంది (3)
28. సంచరించడం (3)
29. విస్మయం (3)
30. వైద్యుడు దీన్నిపట్టి పరీక్షిస్తాడు (2)
32. జీవించడం (3)
33. ఇంగ్లీషులో వరస; తెలుగులో తెప్ప (2)
35. జల (3)
36. ఒత్తు (3)
37. సన్యాసిని తోడు (2)
39. తండ్రికి తండ్రి (2)
40. గోరటు చేసి కలిపిన సున్నం ఇసుక (2)
41. యవ్వనములో హాయ్య తగ్గులు (2)

మాటలతో ఆట — 30 సమాధానాలు

అడ్డం: 2.పెదవి 5.నెలరాజా 8.రారాజా 9.రగడ 11.బుత 12.గతి 15.తమాష 18.మలయ 20.చెరువాక 22.కద్రి 23.వన్యా 24.ధూళి 25.పుల్ల 26.కుడి 27.రోమం 30.విరక 31.అలజడి 33.ముకు 36.నుడి 38.పదపద 40.తంకా 43.తూగు 44.పడవ 46.తెగాలం 49.కమ్మని 50.రతి 51.భారవి 52.తడు 53.వజ్రం నిలువు: 1.పారాణి 3.దర 4.విగత 6.లవం 7.జాబు 8.రాగతి 10.దమాను 12.తరతి 13.గతి 14.కల 16. మూను 17.వారు 18.మద్రి 19.యువనిక 21.వాసి 22.కల్ల 24.ధామం 25.పుట్టుము 26.కుతకా 27.రోత 28.కోల 29.జడి 31.అని 32.జగడం 34.కల్లు 35.పిడప 36.నుడివి 37.వాతాలు 39.పదము 41.జాను 42.వాతెర 45.తుమ్మ 47.గాది 48.పార 49.కడు

సరియైన సమాధానాలు పంపినవారు: పూనమల్లి అనూరాధ, బుచ్చిరెడ్డిపాళెం; ఎ. ఉపారాణి,నెల్లూరు; తనాళ్ల వెంకటరమణయ్య, మాచర్లవారిపాళెం; వాస్తు వరలక్ష్మి రామచంద్ర, వాస్తు రామచంద్ర, నెల్లూరు; వి. కృష్ణప్రియ, మద్రాసు; యస్. కోటయ్య, నెల్లూరు; షేక్ పాషా, కొక్కుపాడు; వి.యస్.యం. రవికుమార్, బంగుబూరు; విజేత: పూనెమల్లి అనూరాధ

తెలుగు సినీసీమలో లక్ష్మీపార్వతి పాదం

కలుసితమైన రాజకీయాలకు అర్థం చెప్పే ఒక చిత్రంనిర్మిస్తున్నట్లో తుడోక్తైందని తెలియగానే లక్ష్మీపార్వతి దానికి తెలుగులో సమర్పించదానికి ఫొనుకున్నారు. "అధికార పార్టీ అసమ్మతివాదులు ముఖ్యమంత్రిని దెబ్బతీసేలా పాడింది. వదవి నుంచి దించేస్తారు. ఆ పాత్రను మాజీ ముఖ్యమంత్రి రామకృష్ణ హెగ్డే ధరించారు," అన్నారు డైరెక్టర్ టి.రామమూర్తి. పాలాక్షి, సునీల్ నాయికా నాయకులు.

పాటలు: విజయగోపాల్. సంగీతం: వందేమాతరం శ్రీనివాస్. కథ: శ్రీకొప్ప. దర్శకత్వం: పాయ్యవశాక్.

"అహో బ్రహ్మ ఓహో శిష్య"

"తల్లిక జరిగిన అన్యాయాన్ని ఎదుర్కొనే కథా వాయకుడికి, భూమి మీదకి దిగి వచ్చిన బ్రహ్మకు మధ్య జరిగే సంఘటనలతో కామెడీగా, ఫాంటసీ చిత్రం." అన్నారు తిరుపతి గోపాలకృష్ణ. ఆయన దర్శకత్వం వహించే "అహో బ్రహ్మ - ఓహో శిష్య" చిత్రంలో తనికెళ్ళ భరణి బ్రహ్మ, కిషాకీరాజా శిష్యుడు. ఇంకా ఎ.వి.ఎస్., మల్లికార్జునరావు, సుహాసిని, గుండు హనుమంతరావు, కె.ఆర్. విజయ, లక్ష్మీ, స్వాతి, రాధా, ప్రశాంతి, ఇందు. అతిథి పాత్రల్లో మురళీమోహన్, బాబూ మోహన్ పాత్రధారులు. సంగీతం: శ్రీలేఖ.

మద్రాసు సినిమా వార్తలు

"హెచ్..."

"నాకు జగనొత్తుల వానిన వంటిలో తెల్ల ఉల్లిపాయలు, ఎర్ర రంగు అక్షరాలు. సాయంత్రం ఆరు దాటాక హెడింగ్‌లు. లుంగీ కట్టుకోవడం. ధరూనీక సవలలు చదవడం ఏ మాత్రం ఇష్టం లేదు." అంటుంది హేమమాలిని. తను "హెచ్" అక్షరాన్ని పలకలేను. అందర్నీ "యిలోకి!" అని పలకరిస్తుంది. తనను "యమామాలిని" అంటుంది. "నేను పెళ్లి చేసుకుంటే, నా మార్కెట్ పోతుందన్నారు. ఆ తర్వాత నేను తల్లిని అయితే, నా గ్లామర్ పోతుందన్నారు. ఇద్దరు పిల్లలకు తల్లి నయినా నాలో ఏదైనా మార్పు ఉందా?" అంది హేమమాలిని.

రాజశేఖర్ - కోడి

కోడి రామకృష్ణకు ఇన్‌స్పెక్టర్ల పిూయితి మీద చిత్రాలు రూపొందించి ఇంకా విసుగెత్త లేదు! ఆయన కొత్త చిత్రం పేరు "ఇన్‌స్పెక్టర్ గాంధీ" ఇందులో డాక్టర్ రాజశేఖర్ కథానాయకుడు.

"తెలుగింటి ఆడపడుచు"

ఆమని ప్రధాన పాత్రధారిణిగా "తెలుగింటి ఆడపడుచు" చిత్రంలో కన్నడ హీరో విజయకుమార్, వినీత, కోట శ్రీనివాసరావు, తనికెళ్ళ భరణి, అన్నపూర్ణ పాల్గొంటున్నారు.

రిజర్వేషన్ ఛార్ట్ మార్చిన మతం

"నా మతాన్ని రైల్వేశాఖ మార్చేసింది." అంది సుహాసిని. కొంత కాలం క్రితం ఆమె తిరుచినాపల్లి నుంచి మద్రాసుకు తిరుగు ప్రయాణంలో ఆదరాబాదరాగా స్టేషన్‌కు చేరుకుంది. మరి కొన్ని నిమిషాలలో ట్రెయిన్

కొరవ 11 పేజీలో



నెల్లూరులో జరిగిన దువ్వూరు రామిరెడ్డి శత జయంతి సభలో కవికోకిల గ్రంథాలను ఆవిష్కరిస్తున్న డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి; ఇంకా డాక్టర్ సినారె; జయ జెకె రెడ్డి, పుస్తక ప్రచురణదాత ఏనుగ జనంక నర్సనాధ రెడ్డి

గన్‌షాట్‌గా ప్రేలింది - గన్‌షాట్!

చిత్రసమీక్ష

గ్రిద్దలూరు గోపాలరావు

ఎలక్షన్లలో పోటీ చేసిన అభ్యర్థిని, నువ్వు గెలుస్తావా అనిఅడిగా మనుకో, అతనికి గెలిచే అవకాశాలు పూర్తిగా వున్నప్పుడు "గన్‌షాట్"గా అని ధీమాగా అంటారు. ఏ పనినైనా ఖచ్చితంగా సాధించగలము అని అనుకున్నప్పుడు "గన్‌షాట్" అనే పదాన్ని వాడు తుంటారు. గురిచూసి గన్‌తో షూట్ చేస్తే విరోధి చావుకు గురి కావలసిందే! అందువల్లనే నమ్మకంగా విజయం పొందుతామన్న చోట నిత్య వ్యవహారాల్లో "గన్‌షాట్" పదాన్ని సరదాగా వాడుతుంటారు.

ఇంతవరకు తన దర్శకత్వంలో సంచలనమైన హిట్ చిత్రాలను అందించిన నవ యువకుడు ఎస్వీ కృష్ణారెడ్డి, తాజాగా రూపొందించిన చిత్రానికి "గన్‌షాట్" అని పేరు పెట్టాడు.

షరా మామూలుగా ఈ చిత్రానికి కృష్ణారెడ్డి కథ, స్క్రీన్‌ప్లే వ్రాశారు. సంగీతం కూర్చారు, దర్శకత్వం వహించారు. ఇతని పెన్ ఒకగన్. ఆ గన్ నుంచి బుల్లెట్‌లా దూసుకొచ్చిన కథ దూసుకొచ్చింది. కృష్ణారెడ్డి బ్రెయిన్ మరొక గన్. అది చిత్రాన్ని ట్రిమ్‌గా, స్లిమ్‌గా తయారు చేసేందుకు అన్ని అంశాల మీద బాగా ఎయిమ్ చేసింది. గన్‌షాట్‌గా విజయం సాధించింది.

బ్రహ్మానందం, ఆలీ, కోట శ్రీనివాసరావు, బాబూ మోహన్, గుండు హనుమంతరావు, దార్శపల్లి, తనికెళ్ళ భరణి, ఎ.వి.ఎస్. హాస్య ప్రవాహం ఒక గన్‌షాట్. హీరోయిన్లు స్వర్ణ, మధురిమల డ్యూయెట్ల దృశ్యాలు, సున్నిత శృంగారం మరో గన్‌షాట్. కాబూలీ వాలా పాత్రలో బ్రహ్మానందం వాడిన ట్రిక్కులైన సైగలు అగాలను కుప్పుప్రదల్లా ఏదో ఒక మనిషి మీద పోయి ఆపటం, అక్కడ అహాయిత్యం, అది కల్పించిన హాస్యం అదొక గన్‌షాట్. అన్నిటి కంటే శాడిస్టు విలన్ పాత్ర ప్రత్యేకమైనది. ఆ పాత్ర కారణం లేకుండానే కనిపించిన వారిని గన్‌తో కాల్చి చంపటం, అది లేకెత్తించే టెర్రర్, హారర్, మరోవైపు ఆ శాడిస్టు మాటల్లో, చేష్టల్లో దొర్లి వచ్చే వినోదం ఇది ఒక ప్రత్యేకమైన గన్‌షాట్. ఆ డేంజరస్ కిల్లర్ విచక్షణా రహితంగా కాల్చే సందర్భాలు, పారించే రక్తపాతాన్ని, కలిగించే జుగుప్సను, గగుర్పాటును తెర మీద చూపకుండానే ఆ విలన్ కర్కశంగా మర్డర్లు చేస్తున్నాడన్న విషయం ప్రేక్షకులకు తెలిసేట్టు

కొరవ 11 పేజీలో

సంస్మరణ



జననం: 17.12.1892

మరణం: 4.12.1976

ప్రముఖ గాంధేయవాది –
స్వాతంత్ర్య సమరయోధుడు
ప్రముఖ మైకా వ్యాపారి –
వివాద రహితుడు
మా మార్గదర్శి

ఏనుగ వెంకట నర్సారెడ్డి గారు

గూడూరు

వారిని సంస్మరించుకుంటూ

-- కుటుంబ సభ్యులు

జనవాణి

3 పేజీ తరువాయి

[illegible] ... పూర్తి రోడ్డులా పేరు. పారదారులు ... చంద్రమౌళి నగర్.

[illegible]

పచ్చకేకలు వినబడటం లేదు

నాడు కేంద్రంలో కాంగ్రెసు పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కేంద్రం పాయసమతికని, రాష్ట్రాలపై కేంద్ర పెత్తనం ఎందుకని – గావుకేకలు పెట్టారు మన తెలుగుదేశం నాయకులు. ఇప్పుడు కేంద్రంలో అధికారంలో ఉన్నది తెలుగు దేశం భాగస్వామ్య ప్రభుత్వమే. ఇంత పెద్ద జలప్రళయం ముంచు కొచ్చినా, జాతీయ విపత్తుగా నేటిమాట చెప్పి ఉత్త చేతులు ఊపుతున్న కేంద్రం వైఖరిపై నిమ్మకుటం లేదు. మాటలకు చేతలకు ఎంత తేడా?

గంగవరం — జి.రామకృష్ణప్రసాద్

రోడ్లపై నిలచిన నీళ్లు దాటను పడవ కావాలి!

[illegible] ... పడవ ... అవసరం.

నెల్లూరు — జి.కృష్ణయ్య

చంద్రమౌళినగర్ సొగసు చూడతరమా!

"పరుగొప్ప ఊరుదిబ్బ" అన్న సామెత గుర్తుకొస్తుంది చంద్రమౌళి నగర్ ... [illegible]

అయ్యా, వివేకానందరెడ్డి గారూ, కాస్త తిరుపతి నుండి ఒకసారి ... ముఖ్యంగా 3,4,7,8,9,10 రోడ్లను కళ్లారా చూడండి. [illegible]

నెల్లూరు — ప్రియసత్యవాది

ఉలం రంజిల్ల జేసిన "మొల్ల" నాటకం

శ్రీ గిడ్డలూరు గోపాలరావు గారి మొల్ల నాటకం విజయవాడ ఆకాశవాణి కేంద్రం ప్రసారం చెయ్యగా విన్నాము. [illegible]

నెల్లూరు — గునుపాటి వేణుగోపాల్

50 ఏళ్లక్రితం

3వ పేజీ తరువాయి

గుడ్డను రైలు స్టేషనులో హెచ్.ఎస్.465 పట్టుకొన్నారు.

***

[illegible] ... 25తేది ... [illegible]

***

[illegible] ... 1923 నుండి 1926 వరకు ఢిల్లీ ... [illegible]

***

మన మునిసిపల్ కౌన్సిలు గారికి డిసెంబరు 23తేదితో ... [illegible] ... ధన్యవాదాలు!

***

కమ్యూనిస్టుల కర పత్రాలు ఈ మధ్య ... [illegible]

***

మోటారు యూనియన్ ... [illegible]

... [illegible] ... సంపాదించి ... [illegible]

***

సోమశిల ప్రాజెక్టు నిర్మాణమును ... [illegible] ... 25 ... [illegible]

***

వేలం ప్రకటన

అఫిషియల్ రిసీవరు వారి కార్యాలయము, నెల్లూరు
గూడూరు అడిషనల్ సబ్ కోర్టు, ఐ.పి.నెం.5/1991

Rudra Raju Ravindra Raju
S/o. Rama Raju,
Malavya Nagar, Gudur, Nellore
District ... ఇన్‌సాల్వెంట్

పై తెలిపిన ఐ.పి.లోని ఇన్‌సాల్వెంట్ గారికి West Gudur and Nellaturu గ్రామము గూడూరు మండలములోని స్థిరాస్తులను నెల్లూరులోని అఫిషియల్ రిసీవర్ వారి కార్యాలయములో 17.12.96తేదిన పగలు 2 గంటలకు బహిరంగముగా వేలము వేయబడును. [illegible]

యం.కె. కేంగిరాజు
అఫిషియల్ రిసీవర్, నెల్లూరు

వారఫలాలు

(30.11.96 నుండి 6.12.96 వరకు) [illegible]

మేషం
(అశ్విని, భరణి, కృత్తిక 1పాదం)

వృత్తి, వ్యాపార, ఉద్యోగ రంగాలలో జీవిస్తున్న వారికి ఆదాయం బాగుంటుంది. [illegible]

వృషభం
(కృత్తిక 2,3,4, పాదాలు; రోహిణి, మృగశిర 1,2పాదాలు)

మిత్రులతో ఇతరులతో అభిప్రాయ భేదాలు ఏర్పడగలవు. [illegible]

మిథునం
(మృగశిర 3,4పాదాలు; ఆర్ద్ర, పునర్వసు 1,2,3పాదాలు)

[illegible]

కర్కాటకం
(పునర్వసు 4వ పాదం; పుష్యమి; ఆశ్లేష)

ఆర్థికముగా ఇబ్బందులు కలుగ గలవు. [illegible]

సింహం
(మఖ, పుబ్బ, ఉత్తర 1పాదం)

కుటుంబ, ఉద్యోగ వ్యవహారములు [illegible]

కన్య
(ఉత్తర 2,3,4 పాదాలు; హస్త; చిత్త 1,2పాదాలు)

ఆరోగ్య లోపము. [illegible]

తుల
(చిత్త 3,4 పాదాలు; స్వాతి; విశాఖ 1,2,3 పాదాలు)

ఆర్థికముగా ఈ రాశి వారికి బాగుంటుంది. [illegible]

వృశ్చికం
(విశాఖ 4పాదం; అనూరాధ; జ్యేష్ఠ)

[illegible]

ధనుస్సు
(మూల; పూర్వాషాఢ; ఉత్తరాషాఢ 1పాదం)

[illegible]

మకరం
(ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు; శ్రవణం; ధనిష్ఠ 1,2పాదాలు)

[illegible]

కుంభం
(ధనిష్ఠ 3,4పాదాలు; శతభిష; పూర్వాభాద్ర 1,2,3 పాదాలు)

[illegible]

మీనం
(పూర్వాభాద్ర 4పాదం; ఉత్తరాభాద్ర; రేవతి)

[illegible]

స్వయంపాకుల శ్రీనివాసులు, ఎం.ఎ.



నెల్లూరు, సూరం కృష్ణయ్య గారి కుమార్తె పల్లె, సుధాకర్ వివాహం నవంబరు 17 తేది నెల్లూరులో జరిగింది.

నెల్లూరు సంగతులు

నాలుగవ పేజీ కొరవ

సాహిత్య సదస్సును డిసెంబరు చివరి వారంలో జరుప తలపెట్టింది. యు.జి.సి హైదరాబాదు ప్రాంతీయ కార్యాలయం ఇందుకు రు. 17,000ల ఆర్థిక సహాయం మంజూరు చేసింది.

సాహిత్య వేత్త డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి సదస్సును ప్రారంభిస్తారు. మైసూరు, బెంగుళూరు, మద్రాసు విశ్వవిద్యాలయాలలోని తెలుగు శాఖాధికారులు, రాజమండ్రి తెలుగు విశ్వ విద్యాలయాధిపతి రామిరెడ్డి సాహిత్యంపై పరిశోధనలు చేసి డాక్టరేట్లు పొందిన వారు పాల్గొంటారని సెమినార్ కో ఆర్డినేటర్ టి. గోపాలకృష్ణా రావు, కళాశాల ప్రిన్సిపాల్ టి.వి.వి.యం. వయోలా తెలియ జేస్తున్నారు.

గ్రిగ్ మెమోరియల్ టోర్నమెంట్స్

పై టోర్నమెంట్స్ శ్రీ కస్తూరిదేవి బాలికల పాఠశాలలో నవంబరు 30తేది ప్రారంభమవుతాయి. డిసెంబరు 1న ముగింపు సభ జరుగుతుంది. తర్వాత రకరకాల సాంస్కృతిక కార్యక్రమాలుంటాయని ప్రధానోపాధ్యాయిని తెలియ జేస్తున్నారు.

'పురాణం' సంతాపసభ

సుప్రసిద్ధ కథారచయిత, సాహిత్యవేత్త, ఆంధ్రజ్యోతి మాజీ ఎడిటర్ శ్రీ పురాణం సుబ్రహ్మణ్యం శర్మ సంతాప సభ 1తేది ఆదివారం ఖస్తూర్బా కళాక్షేత్రంలో జరుగుతుందని శ్రీ పాయసం సుబ్రహ్మణ్యం తెలియ జేస్తున్నారు.

ఉపాధి పథకం క్రింద 2కోట్లు మంజూరు

ఉపాధి హామీ పథకం కింద పది బ్లాకులను పొదలకూరు, ఉదయగిరి, సూళ్లూరుపేట, ఆత్మకూరు, గూడూరు, వింజమూరు, వెంకటగిరి, రాపూరు, వెంకటాచలం, కావలి సమితులను ఎంపిక చేసి తొలివిడతగా 2 కోట్ల రూపాయలు విడుదల చేసినట్లు కలెక్టరు డాక్టర్ డి. సాంబశివరావు వెల్లడించారు. ఒక్కొక్క సమితికి 20లక్షలు వంతున కేటాయించారట. చేపట్టే పనులలో 60శాతం నిధులు కార్మికుల ఉపాధికి, మిగిలిన 40శాతం వస్తు సామగ్రి వినియోగించాల్సి ఉంటుందట. ఈ పథకం క్రింద ప్రతి ఏడాది 5కోట్లు వాటర్ షెడ్ మేనేజిమెంటుకు కేటాయిస్తారని డాక్టర్ సాంబశివరావు చెప్పారు. దీని కార్యాచరణ పథకాన్ని గ్రామీణాభివృద్ధి సంస్థ రూపొందిస్తుంది.

భిక్షాటనా పూర్వక త్యాగరాజ సభ

పై సభ వారు నవంబరు 27నుండి నగర సంకీర్తనం చేసుకొంటూ భిక్షాటనకు బయలు దేరుతారు. స్థానిక సంగీత విద్వాంసులు హరికథాగాన కళాకారులు సంగీతాభిమానులు పాల్గొని ఈ దైవకార్యాన్ని జయప్రదం చెయ్యమని కార్యవర్గ సభ్యులు కోరుతున్నారు. 1997 మార్చిలో స్మరణోత్సవ సభ జరుగుతుంది. ఇది 31వ భిక్షాటన. ఏ స్వార్థం లేకుండా కేవలం వాగ్గేయకారుడు త్యాగయ్య మీద భక్తితో, సంగీతం మీద ప్రేమతో వీళ్లు చేస్తున్న కార్యక్రమాలు జయప్రదం కావాలని జమీన్‌రైతు కోరుకొంటున్నది.

రిటైర్డు ఉద్యోగుల సంఘం ఎన్నికలు

పై ఉద్యోగుల అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలు జనవరి 6 తేది సోమవారం టౌన్ హాలులో నిర్వహించ బడతాయని కార్యదర్శి వెంకట సుబ్బయ్య తెలియ జేస్తున్నాడు.

చిత్రసమీక్ష

9వ పేజీ కొరవ

సన్నివేశాలను చిత్రీకరించటంలో దర్శకుడు చూపిన నైపుణ్యం ప్రశంసనీయ మైనది. సంగీత పరంగా మాత్రం కాస్తగురి తప్పింది గన్‌షాట్. పాటల స్వరబద్ధత మీద కృష్ణారెడ్డి ఎక్కువ శ్రద్ధ చూపలేదు. పాటల్లో పాత బాణీలు గుర్తు కొస్తున్నాయి. "ఏదో మమత ఎదలోన నేడే మేలుకుంది"- అనే లాలిపాట, "పిచ్చిగాలి వచ్చి పడ్డది పెచ్చిపోయి గిచ్చుకున్నది" అనే డ్యూయట్ పాట కొంత వినతగినవి. దివాకర్ బాబు మాటలు శాడిజాన్ని, కామెడీని కలబోసి పేలాయి.

కథ చాలా వరకు కొత్త ధోరణిలో సాగింది. శాడిస్టు విలన్ (ప్రకాష్‌రాజ్) కారణం లేకుండానే కన్పడిన వారిని తన గన్‌తో కాల్చి చంపుతుంటాడు. స్వర్ణ (స్వర్ణ) అనే అమ్మాయి, ఒక స్టోర్లో పనిచేస్తున్న రాంబాబును (అలీ) ప్రేమిస్తుంది. హైదరాబాద్‌లో అతనితో కలసి తిరుగుతుంటుంది. స్వర్ణ కనిపించక పోవటంతో, ఆమె ఆచూకీ తెలిపిన వారికి పదివేలు బహుమానం ప్రకటిస్తారు వైజాగ్‌లో వున్న ఆమె తండ్రి. ఈ విషయం పత్రికల్లో చదివిన రాంబాబు, స్వర్ణ శ్రీమంతురాలని తెలుసు కుంటాడు. ఒక ఐదు లక్షలు సంపాదించి, ధనవంతుడిలా తనను పెళ్లి చేసుకోమని స్వర్ణ రాంబాబుకు సలహా యిస్తుంది. స్వర్ణ కోసం వెతుకుతున్న మనుషులు ఆమెను రాంబాబుతో తిరగటం గుర్తించి పట్టుకపోయి ఆమె తండ్రికి అప్పగిస్తారు. రాంబాబును పెళ్ళి చేసుకునేందుకు స్వర్ణ తండ్రి అంగీకరిస్తాడు. రాంబాబు ముత్తాత చనిపోవటంతో అతని డబ్బు పది లక్షలు రాంబాబుకు లభిస్తుంది. అందులో అయిదు లక్షలతో మంచి కారు కొంటాడు. మిగిలిన ఐదు లక్షలు చేత పట్టుకొని స్వర్ణ కోసం కార్లో వైజాగ్ బయలు దేరుతాడు. మధ్యలో శాడిస్టు విలన్ తటస్థపడి కారాపి లిఫ్ట్ అడిగి ఎక్కుతాడు. కారును ఒక దేవాలయం వద్ద ఆపి రాంబాబును తన కొడుకుగా శాడిస్టు విలన్ దత్తు తీసుకుంటాడు. తన నిజ రూపం చూపేందుకు విలన్ దేవాలయం పూజారిని గన్‌తో కాల్చి చంపుతాడు. ఆ తర్వాత ఆగన్‌ను రాంబాబు చేతికి ఇచ్చి తనను కాల్చమని బ్రతిమలాడుతాడు. రాంబాబు చిక్కుల్లో పడతాడు.

శాడిస్టు విలన్ చేసే హత్యలు అర్థంకాక, అతడ్ని పట్టుకునేందుకు ఐఫూన్ లాంటి సబ్ ఇన్‌స్పెక్టరు (కోట), కానిస్టేబిల్ (బాబూమోహన్) గాలిస్తుంటారు. రాంబాబు దారిలో పడుతున్న బాధలు తెలుసుకొన్న స్వర్ణ వచ్చి విలన్ బారి నుండి కాపాడి రాంబాబును ఇంటికి తీసుక పోతుంది.

చిత్రం చివరన శాడిస్టు విలన్, గన్‌షాట్లు; పోలీసుల కాల్పులు, అలీ, కీర్తి ఫైటింగులు, ఛేజింగులు, కార్లు, జీపులు, వ్యాన్లు వందలాది జనం - ఈ క్లైమాక్స్ దృశ్యం చిత్రం విజయానికి ఉపకరించింది.

హీరోగా అలీకి పెద్ద ప్రాముఖ్యత లేదు. ఉన్నంతలో బాగా నటించాడు. శాడిస్టు విలన్‌గా ప్రకాష్‌రాజ్ మంచి పేరు కొట్టేశాడు. మిగతా నటీ నటులంతా మంచి వినోదం అందించారు. మొత్తం మీద చిత్రం ఫన్నీగా ఉంది.

రాయి తురాయి

8వ పేజీ కొరవ

రామిరెడ్డి నవీనత వైపు 'ముగ్గు' సూపిన వాడేకాని దాన్ని పూర్తిగా ఒంట బట్టించు కోలేదు. ఆయనలో దండిగా మెండుకొని ఉన్న ప్రాచీనతా ప్రీతి ఇసుమంతైనా తరగలేదు. ఈ విషయాన్ని కె.వి.రమణారెడ్డి గారు ఎటువంటి తిరకాసు లేకుండా స్పష్టంగానే చెప్పారు. మరి "పాలపిట్టను తేవా బంగారి బావా"లో గ్రాంధికం ఎట్లా ఎగిరి పోయిందంటారా? అది పల్లె పదం కదా. అందువల్ల పల్లీయుల శైలిలో రాశారు. సినిమాల్లో నాయికా నాయకులు ధీరోదాత్తులో, ధీర లలితులో కాబట్టి వాళ్లకు మాటలయినా, పాటలయినా గ్రాంధికమే ఉండాలని రామిరెడ్డిగారి దృఢాభిప్రాయం.

కాళిదాసు "నీచపాత్రలకు - స్త్రీ పాత్రలకు" ప్రాకృతం వాడటం తెలిపించే. వేదం వెంకట రాయశాస్త్రి గారు కూడా ఈ "ప్రాత్రోచిత భాష"కు పట్టం కట్టిన వాడే. రామిరెడ్డి ఈ బాటనే ఎన్నుకొన్నారు. నూతనమైన బాణీలకు ప్రజల నుండి వెల్వెత్తిన అనుకూల స్పందనను రామిరెడ్డి లెక్కించు కోలేదు. ఆయనలో పాతుకొని ఉన్న ప్రాచీనతా ప్రీతి అంతగాఢ మైంది.

సరిగ్గా పక్షం రోజులకు ముందు రామిరెడ్డిగారి కవిత్వంపై వాగెళ్ల గురుప్రసాదరావు గారు చేసిన క్షోదక్షమమైన ప్రసంగం విన్నాం. రామిరెడ్డి కావ్యార్ణవంలో తుదముట్టా మునిగి మేలిమి ముత్యాల జల్లు కురిపించారాయన. ఆ ఉపన్యాసంతో పోల్చి చూచినప్పుడు డాక్టర్ నారాయణరెడ్డి గారి ఉపన్యాసం నిస్సారం; నిర్విశేషం.

కవికోకిల శతజయంతి ఉత్సవ కార్యభార దురంధరులు బహుధా ప్రశంసనీయులు.

సినిమా

9వ పేజీ కొరవ

బయలు దేరడానికి సిద్ధంగా ఉంది. రిజర్వేషన్ ఛార్టులో ఆమె పేరు ఎక్కడా కనబడక గాభరా పడింది. చివరికి కండక్టర్ మూలంగా తేలిందేమిటంటే, ఆమె పేరు పొరబాటున "ఎస్.హసీనా"గా టైప్ చేయబడింది!

కృష్ణ "అన్నదాత"

విజయ నిర్మల దర్శకత్వంలో కృష్ణ, నరేష్ నటించిన "రెండు కుటుంబాల కథ" ఇంతే సంగతులు! తనకు మార్కెట్ పుంజుకోవాలని కృష్ణ తాపత్రయం. అందుకే ఇతను నటించే "అన్నదాత" చిత్రానికి ముత్యాల సుబ్బయ్య దర్శకుడు.

"జా"

ఎస్.వి.కృష్ణారెడ్డి కథ, స్క్రీన్‌ప్లే, సంగీతం, దర్శకత్వం వహించే "జా" చిత్రంలో శ్రీకాంత్, అలీ, బ్రహ్మానందం, కోట శ్రీనివాసరావు, బాబూమోహన్, ధరణి, ఎ.వి.ఎస్., శివాజీరాజా, రాళ్ళపల్లి, గుండు హనుమంతరావు, వై.విజయ, శ్రీలక్ష్మి, నటవర్గం. మాటలు: దివాకర్ బాబు.

సురేష్ ప్రొడక్షన్స్ కొత్త చిత్రం

"ఈ చిత్రం ద్వారా నేను, కొత్తగా పరిచయం చేస్తూన్న 14వ డైరెక్టర్ జయంత్. 72వ కొత్త నాయిక అంజలా. దీన్‌రాజ్ అనే కొత్త కథకుడ్ని పరిచయం చేస్తున్నాము. ప్రేమలోని రకరకాల విన్యాసాలు ఈ చిత్రంలో ఉంటాయి." అన్నారు డి.రామానాయుడు. ఈయన నిర్మించే కొత్త చిత్రంలో వెంకటేష్, అంజలా, చంద్రమోహన్, పరుచూరి వెంకటేశ్వరరావు, శ్రీహరి, అశోక్‌కుమార్, రఘునాథరెడ్డి, రమాప్రభ, అన్నపూర్ణ, సుధ, శివపార్వతి పాత్రధారులు. స్క్రీన్‌ప్లే, సంభాషణలు: పరుచూరి సోదరులు. ఛాయ: కె.రవీంద్రబాబు.

దాసరి తొలి చిత్రం

హైదరాబాదు హెచ్.ఎ.ఎల్‌లో ఉద్యోగం చేస్తున్నప్పుడు దాసరి నారాయణరావు "రవీంద్రభారతి"లో ఒక నాటకం ప్రదర్శించారు. అది చూసిన నిర్మాత కృష్ణయ్య తన "అందంకోసం పందెం" చిత్రంలో వేషం ఇస్తానన్నారు. మద్రాసుకు వెళ్లాక రమ్మని ఆయన ఉత్తరం రాశారు కూడా. కాని, దాసరి ఆలస్యంగా వెళ్లడంతో ఆ పాత్ర మరొకరికి ఇవ్వబడింది. దాసరికి ఏం చేయడానికి తోచలేదు. ఆ చిత్ర దర్శకుడు ఆమంచర్ల శేషగిరిరావు "ఎటూ ఇంత దూరం వచ్చారు కదా? మరో వేషం వేయండి." అన్నారు. తిరస్కరిస్తే వాళ్ళేమనుకుంటారో? ఏ వేషం వెయ్యకుండా హైదరాబాద్ వెళ్తే, తన మిత్రులకు ఏం సమాధానం చెప్పాలో అని మధన పడి, చివరికి దాసరి ఆ చిత్రంలో ఒక చిన్న వేషం వేశారు. దర్శకుడుగా అంచెలంచెలుగా ఎదిగాక దాసరి పరిపూర్ణమైన నటుడుగా తన సత్తా చూపిన పాత్ర "స్వర్గం నరకం"లో ఆచారిగా.

విజయ బాపినీడు దర్శకత్వంలో దాసరి

దాసరి నారాయణరావు ప్రధాన పాత్రలో విజయ బాపినీడు దర్శకత్వం వహించే చిత్రానికి ఈయన అల్లుడు పల్లభనేని జనార్ధన్ కథ, స్క్రీన్‌ప్లే సమకూర్చారు.

నవీన్ వడ్డే, సౌందర్య

సాయిప్రకాశ్ దర్శకత్వంలో జి.ఆర్.కె.రాజా సమర్పించే చిత్రంలో నవీన్‌వడ్డే, సౌందర్య నాయికా నాయకులు.

అబ్బాస్, రవళి నటించే చిత్రం "ప్రేమదేశం" హీరో అబ్బాస్ సరసన రవళి నాయికగా తెలుగు, తమిళ భాషల్లో తయారయ్యే చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: కె.గౌతమ్.

***

నేటిభారతం

2వ పేజీ కొరవ

మించి పోయాడంటే మన కాన్షీరాముడు.

ఆకలి చావుల ఒరిస్సా

ఒరిస్సా రాష్ట్రంలోని 26 జిల్లాలలో కరువు రక్కసి విలయ తాండవం చేస్తున్నది. ముఖ్యంగా కలహండి జిల్లా కరువు కోరలకు పూర్తిగా బలి అయిపోయింది. ఆంధ్ర ప్రదేశ్‌లోని అతివృష్టి కంటే ఒరిస్సా అనావృష్టి పరిస్థితి దారుణంగా వుందన్నారు కేంద్ర వ్యవసాయ శాఖామంత్రి చతురానన్ మిశ్రా. కేంద్రం ఆ రాష్ట్రానికి 50 కోట్ల గ్రాంటును ప్రకటించింది. కరువు పరిస్థితిని కప్పి పెట్టినందుకు ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఒరిస్సాలో 180కి పైగా ఆకలి చావులు సంభవించినట్లుగా వచ్చిన ఆరోపణలపై దర్యాప్తు జరిపిస్తా మన్నారు. ఒరిస్సాలో ఏ గ్రామం చూసినా ఎడారి వలె వుంది. ప్రతి ఇంట్లో ఖాళీ కుండలు, కూలి కోసం వలస వెళ్తున్న ప్రజానీకం – స్నాన పానాదులకు నీళ్లు దొరక్క అల్లాడే జనం – పంటలు దెబ్బతిని బీళ్లుగా మారిన పొలాలు – ఇదీ ఒరిస్సా కరువు భీకర చిత్రం.

మంచిని, మత్సరం, మట్టుబెట్టి, ఎల్లుండికి వత్సరం



నిగర్వ సర్వ పర్వగుణసాగరుడు మాగుంట సుబ్బరామన్నను జ్ఞాపకం చేసుకుంటూ....



డా॥ జె.పి. రెడ్డి చర్మ, సెక్స్ స్పెషలిస్టు
పొగతోట, నెల్లూరు.

సంస్మృతి

మా ఇంటి దైవం, మా అభివృద్ధి కారకులు

దొడ్ల నారపరెడ్డి గారు

మైకామైనర్ – గూడూరు

లేని లోటు ఈనాటికీ మాకు ఎవరూ తీర్చలేనిది.
వారిని సంస్మృతిస్తూ (1.12.1996 తేది)
శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

భార్య : దొడ్ల సరోజనమ్మ   కుమారుడు : దొడ్ల సుకుమార్‌రెడ్డి

అల్లుళ్లు – కుమార్తెలు

డాక్టర్ ఎస్.ఆర్. సాయికుమార్ – డా. ఉషాకిరణ్
ఎమ్. రవీంద్రనాథ్ – శోభారాణి

మనమలు – మనుమరాండ్రు



మరణం: 1.12.90

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. Offset Printing at Nayagara Paper Products (India) Limited, Nellore